అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
బుధవారం 25 ఫిబ్రవరి 2026 పేజీలు : 04


కోర్టు భవనంలో తనిఖీలు చేస్తున్న పోలీసులు

# కదిరి ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టుకు బాంబు బెదిరింపు

**కదిరి, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త**
కదిరి ప్రిన్సిపాల్ జూనియర్‌సివిల్ జడ్జి కోర్టుకు బాంబు బెదిరింపు కలకలం రేపింది. మంగళవారం ఉదయం బాంబు పేలుతుందని ఓ ఉగ్రవాద సంస్థ మీద కోర్టు సిబ్బందికి మెయిల్ రావడంతో న్యాయమూర్తి వెంటనే అప్రమత్తమై స్థానిక డిఎస్పీ శివనారాయణస్వామికి సమాచారం ఇచ్చారు. డిఎస్పీ శివనారాయణ స్వామి ఆధ్వర్యంలో పట్టణ సిఐ డివి నారాయణరెడ్డి, తన సిబ్బందితో కలిసి హుటాహుటిన కోర్టులోకి వెళ్లి క్షుణ్ణంగా తనిఖీలు చేపట్టారు.
తనిఖీల్లో బాంబు సమాచారం కనిపించకపోవడంతో ఆకతాయిలు చేసిన పనిగా డిఎస్పీ నిర్ధారించారు. సుమారు బాంబు బెదిరింపుతో రెండు గంటలపాటు కోర్టు సేవలు ఆగిపోయాయి.

# సనాతన ధర్మంపై సైతానుల దాడి

**- అసెంబ్లీలో కాలవ ధ్వజం**


రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు

**అనంతపురం, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త బ్యూరో**
తిరుమల లడ్డు కల్తీ వ్యవహారంపై ఇప్పటివరకు జరిగిన సిట్ దర్యాప్తులో అసలు దోషులు బయటకు రాలేదని ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు పేర్కొన్నారు. తిరుమల పవిత్రతను కాపాడటంలో ప్రభుత్వం రాజీ పడబోదనే విశ్వాసం, నమ్మకాన్ని ప్రపంచ వ్యాప్తంగా ఉన్న కోట్లది మంది వెంకన్న స్వామి భక్తుల్లో కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని మంగళవారం అసెంబ్లీలో ఆయన విన్నవించారు. తిరుమల లడ్డు కల్తీ అంశంపై జరిగిన చర్చలో కాలవ మాట్లాడారు. ఆలయాల పవిత్రతను దెబ్బతీయడం, వెంకన్న లడ్డును కల్తీ చేయడంలాంటి దుశ్చర్యలను ఆషామాషీగా తీసుకోరాదన్నారు. సనాతన ధర్మంపై సైతానులు కుట్రపూరితంగా జరుపుతున్న దాడిగానే దీన్ని పరిగణించాలన్నారు. ఇళ్లల్లో పరాయి మతాచారాలను అనుసరిస్తున్న వారిని, సనాతన ధర్మంపై ఏమాత్రం విశ్వాసం లేని వ్యక్తులను వైసీపీ పాలనలో టిటిడి బోర్డు చైర్మన్ స్థానాలకు ఎంపిక చేయడం దురదృష్టకరమన్నారు. తిరుమలను అపవిత్రం చేసి వైసిపి నాయకులు అప్పట్లో రాక్షసానందం పొందారని ధ్వజమెత్తారు. డొల్ల కంపెనీలకు యదేచ్ఛగా నెయ్యి సరఫరా ఆర్డర్లు కట్టబెట్టి వందల కోట్లు దోచుకునేలా వై వి సుబ్బారెడ్డి కనుసన్నల్లో నిబంధనలు సడలించారని ఆగ్రహం వ్యక్తపరిచారు. పాలు సేకరించని, నెయ్యి తయారు చేయని కంపెనీలకు సరఫరా ఉత్తర్వులు ఎలా ఇస్తారని నిలదీశారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న కోట్లాది మంది భక్తులు శ్రీవారి ప్రసాదాన్ని అత్యంత పవిత్రంగా భావిస్తారన్నారు. వారి మనోభావాలను వైసిపి నాయకులు దారుణంగా దెబ్బతీశారన్నారు. అయితే కల్తీ లడ్డు కుట్రదారులను ఛేదించే విధంగా సిట్ దర్యాప్తు చురుగ్గా సాగడం లేదన్నారు. ఇందులో అసలు దోషుల పేర్లను ఎక్కడా ప్రస్తావించలేదన్నారు. టీటీడీ చైర్మన్లుగా వ్యవహరించిన భూమన కరుణాకర్ రెడ్డి, వైవి సుబ్బారెడ్డిల కుట్రల ఫలితంగా ఆ దేవదేవుడి లడ్డు వ్యవహారం చర్చనీయంశంగా మారిందన్నారు. ఎటువంటి ఆధారాలులేని తప్పుడు కేసులో జగన్ ప్రభుత్వం చంద్రబాబును అరెస్ట్ చేసి 53 రోజులపాటు జైల్లో పెట్టిందన్నారు. వెంకన్న స్వామి పవిత్రతను కాలరాసే విధంగా వ్యవహరించిన నాటి టిటిడి చైర్మన్లను కఠినంగా శిక్షిస్తేనే ప్రజలకు నమ్మకం, విశ్వాసం కల్పించినట్లు అవుతుందన్నారు. కల్తీ నెయ్యి సరఫరా చేసినవారు, చేయించిన వారి గుట్టును ప్రభుత్వం తప్పక బయటపెడుతుందన్న విశ్వాసాన్ని ప్రజల్లో కల్పించాలని మంత్రికి కాలవ విన్నవించారు.

# పీఎంశ్రీ పథకం ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పిల్లల సమగ్ర అభివృద్ధికి తోడ్పడుతుంది

**- గవర్నమెంట్ ఆఫ్ ఇండియా పీఎంశ్రీ స్కూల్స్ జాయింట్ సెక్రటరీ సచ్చిదానంద ప్రసాద్**


మాట్లాడుతున్న గవర్నమెంట్ ఆఫ్ ఇండియా పీఎంశ్రీ స్కూల్స్ జాయింట్ సెక్రటరీ సచ్చిదానంద ప్రసాద్

**అనంతపురం న్యూటౌన్, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త**
పీఎంశ్రీ పథకం అమలు వల్ల ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పిల్లల సమగ్ర అభివృద్ధికి తోడ్పడుతుందని గవర్నమెంట్ ఆఫ్ ఇండియా పీఎంశ్రీ స్కూల్స్ జాయింట్ సెక్రటరీ సచ్చిదానంద ప్రసాద్ (నేషనల్ కమీషన్ ఫర్ ఇండియన్ సిస్టం ఆఫ్ మెడిసిన్, ఆయుష్ జాయింట్ సెక్రటరీ, ఎన్‌సిఐఎస్‌ఎం) పేర్కొన్నారు. మంగళవారం అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో ఉమ్మడి అనంతపురం జిల్లా పి.ఎం.శ్రీ పాఠశాలల పనితీరుపై జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్‌తో కలిసి పీఎంశ్రీ స్కూల్స్ జాయింట్ సెక్రటరీ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అన్ని పి.ఎం.శ్రీ పాఠశాలల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పీఎంశ్రీ స్కూల్స్ జాయింట్ సెక్రటరీ మాట్లాడుతూ.. పీఎం శ్రీ పథకం వల్ల పాఠశాలలు మరింత అభివృద్ధి చెంది ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పిల్లల యొక్క సమగ్ర అభివృద్ధికి తోడ్పడుతుందని, పీఎం శ్రీ పథకం ఈ విధంగా చాలా అద్భుతమైనటువంటి అవకాశం అని తెలియజేశారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్ మాట్లాడుతూ.. జిల్లాలో పీఎంశ్రీ స్కూల్స్‌లో అన్ని కార్యక్రమాలను అమలు చేస్తున్నామని తెలిపారు. పీఎంశ్రీ స్కూల్స్‌లో ఏవైనా లోపాలున్నా సవరించుకుని మరింత బాగా అమలు చేస్తామన్నారు. ఈ సందర్భంగా సమగ్ర శిక్ష ఎపిసి శైలజ మాట్లాడుతూ అనంతపురం, శ్రీ సత్యసాయి జిల్లాలలో ఉన్న పీఎం స్కూల్స్ వివరాలు, నేషనల్ ఎడ్యుకేషన్ పాలసీ, చేపడుతున్న సివిల్ ఇంజనీరింగ్ పనులు, 100 రోజుల యాక్షన్ ప్లాన్, తదితర వివరాల గురించి సమగ్రంగా వివరించారు. ఈ సమావేశంలో డీఈవో ప్రసాద్ బాబు, సత్యసాయి డీఈవో క్రిష్టప్ప, రాష్ట్ర పరిశీలకులు వెంకటరమణ, సమగ్ర శిక్ష సెక్టోరియల్ అధికారులు, సమగ్ర శిక్ష ఇంజనీరింగ్ విభాగంలోని అధికారులు పాల్గొన్నారు.

**పిఎంశ్రీ పాఠశాలను సందర్శించిన జాయింట్ సెక్రెటరీ :**
పీఎంశ్రీ స్కూల్స్ జాయింట్ సెక్రటరీ ఆత్మకూరు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను పరిశీలించారు. ఈ సందర్భంగా పాఠశాలలో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా పాఠశాల యొక్క అన్ని కార్యక్రమాలను పరిశీలించారు. తదుపరి రాష్ట్ర ప్రభుత్వం వినూత్నంగా ప్రవేశపెట్టినటువంటి లిక్కర్స్ ద్వారా విద్యా బోధనను పరిశీలించారు. అలాగే పాఠశాలలోని కెమిస్ట్రీ బయాలజీ ల్యాబ్ లను, బ్యాంకింగ్ అండ్ ఫైనాన్స్, ఎలక్ట్రానిక్స్ అండ్ హార్డ్వేర్ మరియు హెల్త్ కేర్ ఒకేషనల్ ట్రేడ్ శిక్షణలు పరిశీలించారు. తదుపరి అక్కడ ఉన్న అన్ని రకాల ఆట స్థలాలను పరిశీలించి చివరిగా భవిత సెంటర్ ను పరిశీలించి పాఠశాల యొక్క పనితీరును అభినందించారు. ఈ సందర్శనలో డిఆర్‌ఓ ఏ.మలోల, డిఈఓ ప్రసాద బాబు, సత్యసాయి జిల్లా డీఈవో శ్రీకృష్ణప్ప, సమగ్ర శిక్ష ఏపీసీ శైలజ, ఆత్మకూరు ఎమ్మార్వో లక్ష్మా నాయక్, ఆత్మకూరు ఎంపిడిఓ లక్ష్మీనరసింహా, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు లక్ష్మీదేవి, సమగ్ర శిక్ష ఇంజనీరింగ్ మరియు సెక్టోరియల్ అధికారులు, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌ను కలిసిన ఎమ్మెల్యే పరిటాల సునీత

**- తాగునీరు, రోడ్ల నిర్మాణాల కోసం వినతి పత్రం అందజేసిన సునీత**
**- మంత్రులు లోకేష్, రాంప్రసాద్ రెడ్డి, జనార్ధన్ రెడ్డిలతో కూడా భేటి**
**- నియోజకవర్గంలోని సమస్యల్ని వివరించి నిధులు ఇవ్వాలని కోరిన సునీత**
**- సానుకూలంగా స్పందించిన పవన్ కళ్యాణ్, ఇతర మంత్రులు**


ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్‌కు వినతిపత్రం అందజేస్తున్న ఎమ్మెల్యే పరిటాల సునీత

**అనంతపురం, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త బ్యూరో**
రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్‌కళ్యాణ్‌తో రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత భేటి అయ్యారు. అసెంబ్లీ సమావేశాల నేపథ్యంలో ఆమె పవన్‌కళ్యాణ్ ఛాంబర్‌లో ప్రత్యేకంగా భేటి అయ్యారు. తమ నియోజకవర్గంలో తాగునీరు, రోడ్ల సమస్యలను పరిష్కరించాలని వినతి పత్రం అందజేశారు. వేసవి కాలం మొదలైన నేపథ్యంలో నియోజకవర్గంలో తాగునీటి సమస్య తీవ్రంగా మారనుందని.. దీని వలన గ్రామస్థులు ఇబ్బందులు పడే అవకాశం ఉందన్నారు. కొన్ని గ్రామ పంచాయతీల్లో అత్యవసర నీటి సరఫరా పనులను అమలు చేయడం కోసం సీపీడబ్ల్యూఎస్‌కు నిధులు మంజూరు చేయాలని కోరారు. అనంతపురము రూరల్ మండలములోని 27 గ్రామాలకు, ఆత్మకూరు మండలములోని 25 గ్రామాలకు ఇస్తున్న సమగ్ర సురక్షిత మంచినీటి పథకం ఇంతవరకు సత్యసాయి నీటి పథకంపై ఆధారపడి ఉందన్నారు. పథకం ఏర్పాటు చేసి 30 సంవత్సరాలైనా.. ఇప్పటికీ అంతరాయాలు కొనసాగుతున్నాయన్నారు. ఈ 52 గ్రామాలకు గాను రూ.50కోట్లు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. అలాగే ఆత్మకూరు, అనంతపురం రూరల్ మండలాలలో జలజీవన్ మిషన్ క్రింద చేస్తున్న పనులకు సంబంధించిన బిల్లులతో పాటు ఈ రూ.11.50కోట్ల రోడ్డ పనులకు అనుమతులు మంజూరు చేస్తానని, గతంలో అడిగిన రోడ్డ పనులను వెంటనే ప్రారంభించవచ్చని హామీ ఇచ్చారు.

**అభివృద్ధి పనులు, సమస్యలపై మంత్రులను కలిసిన ఎమ్మెల్యే సునీత**
రాప్తాడు నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధి పనులు, అలాగే సమస్యలపై ఎమ్మెల్యే పరిటాల సునీత పలువురు మంత్రులను కలిసి వినతి పత్రాలు అందజేశారు. అసెంబ్లీ లాబీలోనే మంత్రి నారాలోకేష్‌ని కలిసి ఆత్మకూరు మండల కేంద్రంలోని జూనియర్ కళాశాలకు ఆడిటోరియం, కాంపౌండ్ వాల్ నిర్మాణం కోసం రూ.60లక్షల నిధులు కేటాయించాలని కోరారు. మరో మంత్రి మండ్లి రాంప్రసాద్ రెడ్డిని కలిసి కనగానపల్లి, చెన్నేకొత్తపల్లి మండల కేంద్రాల్లో అసంపూర్తిగా ఉన్న స్పోర్ట్స్ స్టేడియంలను పూర్తి చేయడానికి నిధులు మంజూరు చేయాలని కోరారు. ఆత్మకూరు మండలంలో నూతన స్టేడియం నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. మంత్రి జనార్ధన్ రెడ్డిని కలిసి అనంతపురం బైపాస్ కనగానపల్లి రోడ్డుకు రూ.30కోట్లు, కనగానపల్లి చిగరచెట్టు రోడ్డుకు రూ.20కోట్లు, ధర్మవరం కళ్యాణదుర్గం రోడ్డులకు రూ.22కోట్లు, అనంతపురంచిగిచెర్ల రోడ్డుకు రూ.18కోట్లు మంజూరు చేయాలని కోరారు. దీనిపై మంత్రులు సానుకూలంగా స్పందించారు. అధికారులతో మాట్లాడి సంబంధిత పనులకు నిధులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు.

# అంగరంగ వైభోగంగా బళ్ళారి కనక దుర్గమ్మ సిడిబండి రథోత్సవం




సిడి బండి రథోత్సవం జరుగుతున్న దృశ్యం

**బళ్లారి,ఫిబ్రవరి 24 ప్రభాతవార్త :**
నగర ప్రధాన దేవత శ్రీ కనక దుర్గమ్మ ఆలయం ఆధ్వర్యంలో నిర్వహించిన సిడిబండి రథోత్సవం మంగళవారం అత్యంత ఉత్సాహభరితంగా, భక్తి శ్రద్ధల నడుమ జరిగింది. హిందూ మత సంస్థలు మరియు ధార్మిక శాఖ సంయుక్తంగా ఈ ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించాయి. ఉదయం సన్న దుర్గమ్మ గుడి నుండి ప్రారంభమైన పూజా కార్యక్రమాలు కనక దుర్గమ్మ గుడి వరకు కొనసాగాయి. రోజంతా ప్రత్యేక అర్చనలు, హోమాలు,అలంకారాలు నిర్వహించగా,ఆలయ ప్రాంగణం భక్తులతో కిక్కిరిసిపోయింది. సాయంత్రం 5.30 గంటలకు ప్రారంభమైన సిడిబండి రథోత్సవాన్ని బళ్లారి నగర ఎమ్మెల్యే నారా భరత్ రెడ్డి, ఎంపీ ఇ.తుకారాం,మరియు మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ గాదెప్ప మతపరమైన పూజా కార్యక్రమాలతో ప్రారంభించారు.ఈ రథోత్సవంలో ఉపయోగించిన మూడు జతల ఎద్దులు ఆలయాన్ని మూడుసార్లు ప్రదక్షిణ చేసి,అనంతరం తమ స్థానాలకు చేరుకున్నాయి. సిడిబండి రథం ముందుకు కదిలే సమయంలో భక్తులు పండ్లు,పూలు,గింజలు సమర్పిస్తూ తమ భక్తిని వ్యక్తపరిచారు.కొందరు భక్తులు కోళ్లను సమర్పిస్తూ తమ మొక్కులు తీర్చుకున్నారు.రథోత్సవం సందర్భంగా ఆలయ కమిటీ భక్తులకు ప్రసాదం పంపిణీ చేసింది.ఆలయానికి అనుసంధానమైన నాలుగు రహదారుల వెంట భక్తులు స్వచ్ఛందంగా ప్రసాదం, త్రాగునీరు,మజ్జిగ ఏర్పాటు చేసి సేవాభావాన్ని చాటుకున్నారు. లక్షలాది మంది భక్తులు హాజరైన ఈ మహోత్సవానికి ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసులు విస్తృత బందోబస్తు ఏర్పాటు చేశారు. బారికేడ్లు ఏర్పాటు చేసి భక్తుల రాకపోకలను సమర్థంగా నియంత్రించారు. రాత్రి 10 గంటల నుండి ఆలయ ఆధ్వర్యంలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించగా,భక్తి గీతాలు, నృత్య ప్రదర్శనలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి.మొత్తం మీద,ఈ సంవత్సరపు సిడిబండి రథోత్సవం భక్తి, భవ్యత,శ్రద్ధల సమ్మేళనంగా విజయవంతంగా ముగిసింది.

# కన్నుల పండువగా పీఠాధిపతుల అడ్డపల్లకీ మహోత్సవం

**-అడ్డపల్లకీలో పట్టణంలో ఊరేగిన పీఠాధిపతి చెన్నబసవరాజేంద్ర మహాస్వామి -వేలాదిగా హాజరైన భక్తజనం**
**-ప్రత్యేకాకర్షణగా నిలిచిన మఠం ఏనుగు గజలక్ష్మి -దారిపొడవునా పీఠాధిపతుల ఆశీర్వాదాలు పొంది ప్రసాదాలందుకున్న భక్తులు**
**-ఉత్సవంలో ఉత్తరాధికారి కరిబసవరాజేంద్రస్వామి, ఏసీ గంజి మల్లికార్జునప్రసాద్**


పల్లకీలో ఊరేగుతున్న పీఠాధిపతి జగద్గురు చెన్నబసవరాజేంద్రస్వామి


అందరినీ ఆకట్టుకున్న గజలక్ష్మి నృత్యం


డోలు కళాకారుల నృత్య ప్రదర్శన

**ఉరవకొండ, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త**
తెలుగు రాష్ట్రాలతోపాటు కర్నాటకలోనూ ప్రసిద్ధి చెందిన ఉరవకొండ పట్టణంలోని గవిమఠ సంస్థానం 8వ పీఠాధిపతులు జగద్గురు చెన్నబసవరాజేంద్ర మహాస్వాముల అడ్డపల్లకీ ఉత్సవం స్వస్తిశ్రీ విశ్వావసునామ సంవత్సరం పాల్గుణ శుద్ధ అష్టమి మంగళవారం వడ్డేర్ల సంఘం సేవలో భాగంగా కన్నుల పండువగా జరిగింది. ఈనెల 21వ తేది నుండి ప్రారంభమైన చంద్రమౌళీశ్వరస్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా అనాధిగా వస్తున్న సాంప్రదాయం ప్రకారం

మిగతా 3లో...

# ఊళ్లో లేమని ఊడ్చేశారు..ఊతమివ్వండి..!

**- రూ.1 కోటి జాగాపై దాష్టీకం - ఇదేంటని అడగలేం..అవస్థ పడలేకున్నాం..!**
**- అధికారులతో బాధిత బ్రాహ్మణుల ఆవేదన**
**- బాధ్యులపై బాధితుల ఫిర్యాదు..కఠిన చర్యలకు మీనమేషాలు**


దాష్టీకానికి తార్కాణం..నామరూపాలు లేని సత్రం

**యాడికి(తాడిపత్రి), ఫిబ్రవరి24, ప్రభాతవార్త**
స్థానికంగా తాము ఊళ్లో లేకపోవడంతో తమ ఆస్తినంతటిని దౌర్జన్యంగా ఊడ్చేశారని, ఆధారాలున్నప్పటికీ ఆ దౌర్జన్యపరులను ఇదేంటని అడగలేకున్నామని, అధికారులే అండగా నిలవాలని రాయలచెరువుకు చెందిన బాధిత బ్రాహ్మణులు మంగళవారం అధికారులతో మొరపెట్టుకున్నారు. రాయలచెరువు-నగరూరు ప్రధాన రోడ్డుకు ఆనుకొని తమ పెద్దల నుంచి సంక్రమించిన అత్యంత విలువైన 10సెంట్ల స్థలం ఉందని, అందులో మా పూర్వీకులు సీతారామయ్య నిర్మించిన సత్రం ఉండేదని, మా ప్రమేయం లేకుండా ఆ సత్రాన్ని రాయలచెరువుకు చెందిన కొందరు దౌర్జన్యపరులు నామరూపాలు లేకుండా చేశారని బాధితులు చాగంటి వెంకటరమణ మూర్తి, చాగంటి క్రిష్ణమోహన్‌లు అధికారులకు వివరించారు. రాయల చెరువులో సోమవారం తమ స్థలంలోకి దౌర్జన్యంగా ప్రవేశించి, సత్రాన్ని కూల్చివేసి, ఆ సత్రానికి సంబంధించిన రాళ్లను పక్కకు తరలించేటు వంటి దాష్టీకాలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు ఫిర్యాదు చేశారు.ఆ ఆస్తికి సంబంధించిన ఆధారాలు తమ వద్ద ఉన్నాయని, ఏ ఆధారం, అధికారం లేకపోయినా మా స్థలంలో విధ్వంసానికి పాల్పడటం ఎంతవరకు న్యాయమని వారు వాపోయారు. తమకు కోర్టు ద్వారా సంక్రమించిన ఆస్తి వివరాలను సీఐ శ్రీనివాసులుకు అందించి మా ఆస్తిని ధ్వంసం చేసిన రంగయ్య, పరిమి చరణ్, మదమంచి శివ, రాజశేఖర్, గుర్రప్ప తదితరులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని బాధితులు రాతపూర్వకంగా ఫిర్యాదు చేశారు.మూడు నెలల కిందటే మా సమస్యను మీ దృష్టికి తీసుకొని వచ్చామని, అయినా కూల్చివేతను నిలువరించలేకపోయారని వారు తహసీల్దార్ ప్రతాప్‌రెడ్డితో మొరపెట్టుకున్నారు. మేము ముందే వారిని హెచ్చరించామని, అయినా ఇలా ఎందుకు చేశారో విచారిస్తామని, మరోసారి అందులోకి ప్రవేశించకుండా ఖచ్చితంగా నిలువరిస్తామని తహసీల్దార్ చెప్పినట్లు బాధితులు తెలిపారు. గ్రామకంఠంలోని నిర్మాణాల విషయం పంచాయతీరాజ్ శాఖ చూసుకుంటుందని ఎమ్మార్వో సూచించడంతో ఎంపీడీవో వీరరాజు వద్దకు కూడా వారు వెళ్లి తమ గోడును వెళ్లబోసుకున్నారు. గ్రామ కంఠంలోని స్థలాల్లో ఎవరు అనుభవంలో ఉంటే వారివే కదా, మీ ఆస్తిని ధ్వంసం చేయడానికి వారెవరు, గ్రామంలో లేనంత మాత్రాన మీ ఆస్తిని ఎలా ధ్వంసం చేస్తారని ఎంపీడీవో కూడా భరోసా ఇచ్చినట్లు వారు తెలిపారు.మా ఆస్తి పరిరక్షణకు మాకు సహకరించమని పంచాయతీ కార్యదర్శికి కూడా ఒక వినతి పత్రమిచ్చామని వారు వివరించారు. ఇలా బాధిత బ్రాహ్మణులు ఎస్పీ స్థాయి నుంచి మండల స్థాయి, పంచాయతీ స్థాయి అధికారులందరి వద్దకు వెళ్లి తమ వద్దనున్న ఆధారాలను అందజేసి దౌర్జన్యపరుల నుంచి తమ ఆస్తిని కాపాడమని ప్రాధేయపడటం మండల కార్యాలయాల వద్ద చర్చనీయాంశంగా మారింది.ఈ సందర్భంగా బాధిత బ్రాహ్మణులు విలేకరులతో మాట్లాడుతూ ప్రస్తుతం దౌర్జన్యపరులు ఊడ్చేసిన స్థలం విలువ రూ. 1.5 కోట్లకు పైగా ఉంటుందనే దురుద్దేశంతోనే ఇలాంటి దౌర్జన్యానికి పాల్పడ్డారని, ప్రతిసారీ మీ వద్ద ఆధారాలుంటే చూపమని అడగడానికి వారెవరని ఆక్రోశం వ్యక్తం చేశారు. అధికారులతో పాటు గ్రామ పెద్దలు, వివిధ సంఘాల నాయకులు తమకు అండగా నిలవాలని వారు ఈ సందర్భంగా అభ్యర్థించడం గమనార్హం.


తమ ఆస్తికి రక్షణ కల్పించమని సీఐని వేడుకుంటున్న బ్రాహ్మణులు


ఎంపీడీవోకు మొరపెట్టుకుంటున్న బాధిత బ్రాహ్మణులు

# స్వచ్ఛభారత్ కార్మికులకు సుజల కంపెనీ వారు పని ముట్ల పంపిణీ

బెలుగుప్ప, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త


పనిముట్లను పంపిణీ చేస్తున్న దృశ్యం

బెలుగుప్ప మండల కేంద్రంలో పంచాయితీ కార్యాలయంలో మంగళవారం మండల అభివృద్ధి అధికారి లక్ష్మి నారాయణ, సింగిల్ విండో ప్రెసిడెంట్ కంచి రాముడుల ఆధ్వర్యంలో బెలుగుప్ప, తగ్గపర్తి గ్రామాలకు సంబంధించి స్వచ్ఛభారత్ కార్మికులకు సాహస, సుజల కంపెనీవారు పనిముట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సుజల కంపెనీ వారు మాట్లాడుతూ.. మండలంలో తగ్గపర్తి, బెలుగుప్ప గ్రామాలను స్వచ్ఛ భారత్‌గా దత్తత తీసుకున్నామని, గ్రామాల్లో శుభ్రత, పరిశుభ్రతకై పరిశుభ్రం చేస్తూ తడి చెత్త, పొడి చెత్తలను ఇంటింటికీ వెళ్లి తీసుకున్న ఎరువును చెత్తతో సంపద తయారు చేసే కర్మాగారానికి తరలిస్తామని తెలిపారు. ఈ స్వచ్ఛభారత్ కార్మికులకు ఎలాంటి ప్రమాదాలు జరగకుండా వారు రోజు ఉపయోగించుకునే సామాగ్రిని ఉపయోగించి పనులు చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పరిపాలన అధికారి కృష్ణ నాయక్, పంచాయితీ కార్యదర్శి మంజునాథ, ఉమాశంకర్ తదితరులు పాల్గొన్నారు.

# సమస్యలు పరిష్కారం కోసం అంగన్వాడీ కార్యకర్తల ధర్నా

బ్రహ్మసముద్రసం ఫిబ్రవరి 24 ప్రభాతవార్త


ధర్నా చేస్తున్నా అంగన్వాడి కార్యకర్తలు

సమస్యల పర్షిష్కారం కోసం రెండవ రోజు దీక్షా కార్యక్రమం కళ్యాణ దుర్గం ఐసిడిఎస్ కార్యాలయం వద్ద అంగన్వాడీ టీచర్లు రెండు మండలాల నుండి బ్రహ్మస ముద్రం కళ్యాణ దుర్గం అంగన్వాడి ఆయాలు ప్రాజెక్ట్ కోశాధికారి ఆశా వర్కర్లు సిఐటియు తాలూకా అధ్యక్షుడు రంగనాథ్ జిల్లా ఉపాధ్యక్షురాలు పాతక్క ప్రాజెక్టు కార్యదర్శి తిప్పిరమ్మ కోశాధికారి రాధా లీడర్లు లక్ష్మీ వరలక్ష్మీ వన్నూరమ్మ వెంకటలక్ష్మీ అనిత సుజాత రెండు మండలాల అంగన్వాడి కేంద్రాల నుండి ఆయాలు పాల్గొని రెండవ రోజు దీక్షలో పాల్గొన్నారు.

# ఎక్సైజ్ కేసుల్లో పట్టుబడిన మద్యం ధ్వంసం


పట్టుబడిన మద్యాన్ని ధ్వంసం చేస్తున్న దృశ్యం

కంబదూరు ,ఫిబ్రవరి 24, ప్రభాతవార్త

కంబదూరు ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ పరిధిలో వివిధ కేసుల్లో పట్టుబడిన మద్యాన్ని ఆ శాఖ అధికారులు మంగళవారం ధ్వంసం చేశారు. అసిస్టెంట్ ప్రొహిబిషన్ ,ఎక్సైజ్ శాఖ సూపరిండెంట్ రేవతి సుబ్రమణ్యం సమక్షంలో కంబదూరు గ్రామ శివార్లలో సుమారు 29 కేసుల్లో పట్టుబడిన 61.29 లీటర్లు కర్ణాటక మద్యం, 14.94 లీటర్ల ఆంధ్ర లిక్కర్ ను బొలెరో వాహనంతో తొక్కించి ధ్వంసం చేశారు. ఈ సందర్భంగా అసిస్టెంట్ ఎక్సైజ్ శాఖ సూపరిండెంట్ రేవతి సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ ఎవరైనా నాటు సార తయారీ, విక్రయాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవన్నారు. అనంతరం ఆమె ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేసి పలు రికార్డులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ సీఐ సునీల్ కుమార్, ఎక్సైజ్ ఎస్సై బాలకృష్ణ, స్థానిక పోలీస్ స్టేషన్ ఎస్సై లోకేష్ , బ్రహ్మసముద్రం ఎస్సై సాయి కుమార్ తదితర ఎక్సైజ్ సిబ్బంది పాల్గొన్నారు.

# పార్టీ ఆదేశాల మేరకే పరిశీలన

డి.హిరెహాళ్ ఫిబ్రవరి 24 ప్రభాతవార్త


సమావేశంలో మాట్లాడుతున్న తెదేపా మండల పరిశీలకులు

తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఆదేశాల మేరకే పోలింగ్ బూతులను పరిశీలించడం జరిగిందని మండల తెలుగు దేశం పార్టీ పరిశీలకులు ఆవుల కృష్ణయ్య పేర్కొన్నారు. మంగళవారం డి.హిరెహాళ్ మండలం తెదేపా మండల కన్వీనర్ పాటిల్ మోహన్ రెడ్డి పార్టీ నాయకులతో కలిసి ఆయన మండల పరిధిలోని చెర్లోపల్లి గ్రామంలో పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతు పార్టీ ఆదేశాల మేరకు బూత్ స్థాయి పరిశీలన చేయడం జరిగిందని గత అసెంబ్లీ ఎన్నికల్లో గ్రామంలో 20, 21 బూతులను పరిశీలించాలని పార్టీ ఆదేశించిందని ఆయన నాయకులకు, కార్యకర్తలకు తెలిపారు. గతంలో బూతుల మెజార్టీని పరిశీలించి బూత్ స్థాయి నాయకులను గ్రామస్థాయి నాయకులను ఆయన అభినందించి సమిష్టి కృషితో ఈ రెండు పోలింగ్ బూతుల్లో మీరు ఇచ్చిన మెజార్టీ పార్టీ దృష్టికి వెళ్లినదన్నారు. ఈ విషయమై దృష్టి సారించిన పార్టీ పెద్దలు తనను ఇక్కడికి పంపడం జరిగిందని త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ఇదే పట్టుదలను కృషిని చూపాలని ఆయన పార్టీ నాయకులకు కార్యకర్తలకు చూపారు. ఈ విషయమై స్థానిక సంస్థల ఎన్నికల్లో మీ పోరాటపటి మను ఆదర్శంగా తీసుకోవడం జరుగుతుందని మండల తెలుగుదేశం పార్టీ పరిశీలకులు ఆవుల నాయకులకు, కార్యకర్తలకు తెలిపారు. ఈ సందర్భంగా తెదేపా నాయకులు, కార్యకర్తలు మండల పరిశీలకులు, మండల కన్వీనర్ ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ మొండి మల్లికార్జున, గ్రామ నాయకులు హేమరెడ్డి, బూత్ కన్వీనర్ మల్లికార్జునరెడ్డి, రాజశేఖర్, మాజీ తెలుగుదేశం కన్వీనర్ అంగడి రాజశేఖర్, నాయకులు భీమలింగ, మల్లికార్జున్ గౌడ్, శంకర్, బసవరాజ్, తెలుగుదేశం కార్యకర్తలు పాల్గొన్నారు.


పరిశీలకులు, కన్వీనర్‌ను సన్మానిస్తున్న తెదేపా నాయకులు

# ద్విచక్ర వాహనాలు బహిరంగ వేలం

బ్రహ్మసముద్రం ఫిబ్రవరి 24 ప్రభాతవార్త


ఎస్సై సాయికుమార్

మండల పరిధిలో వివిధ ఎక్సైజ్ కేసుల్లో పట్టుబడిన 5 ద్విచక్ర వాహనాలను 2502 2026తేదీ గురువారం కళ్యాణదుర్గం ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ నందు వేలం వేయబడునని కావున ఆసక్తి కలవారు దరావత్తు చెల్లించి వేలం పాటలో పాల్గొనవలసినది గా బ్రహ్మసముద్రం యస్ ఐ సాయి కుమార్ పత్రికా ప్రకటన ద్వారా తెలియజేశారు.

# అమరాపురం చెరువుకి కృష్ణ జలాలను తీసుకొచ్చి రైతులను ఆదుకోండి

## అమరాపురం ఎంపీపీ కెంకెర ఈరన్న

అమరాపురం ఫిబ్రవరి 24 ప్రభాతవార్త


అమరాపురం ఎంపీపీ కెంకెర ఈరన్న దృశ్యం

అమరాపురం మండలంలోని రైతాంగం పడుతున్న ఇబ్బందులను గుర్తించి కూటమి ప్రభుత్వం అమరాపురం చెరువునకు కృష్ణ జలాలను తీసుకుని వచ్చి రైతులను ఆదుకోవాలని అమరాపురం ఎంపీపీ కెంకెర ఈరన్న కోరారు. అమరాపురం చెరువునకు కృష్ణ జలాలను తీసుకురావడానికి మడకశిర ఎమ్మెల్యేఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామిలు ప్రయత్నించడంలో భాగంగా రెండుసార్లు ఆలదపల్లి వరకు వచ్చి ఆగిపోయినట్లు, మీ కృషి ద్వారా సత్వరమే అమరాపురం చెరువునకు కృష్ణ జలాలు తీసుకోరావడానికి కృషి చేయాలని దీని ద్వారా ఈ ప్రాంతంలోని రైతుల యొక్క ప్రధాన పంటలైన వక్క,తమలపాకు, దానిమ్మ ,మల్బరీ లతోపాటు వివిధ పంటలను సాగుచేసిన రైతులకు ఎంతో ఊరట కలుగుతుందని కోటి ఆశలతో రైతులు ఎదురుచూస్తున్నట్లు ఆయనపేర్కొన్నారు. మండలవ్యాప్తంగా అనేక గ్రామాల్లో ఉన్నటువంటి రైతులు తమ పొలాల్లో వేయించుకున్న బోర్లు ఉన్నట్లుండి నిలిచి పోతున్నట్లు రైతులు ఆవేదన చెందుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. ప్రస్తుతం ఎండ తీవ్రంగా ఉండడంతో భూగర్భ జలాలు అడుగంటిపోయి 1000అడుగులు బోర్లువేసిన నీరుపడనిదుస్థితిని రైతులు ఎదుర్కొంటున్నారు. అదేవిధంగా గ్రామాల్లో త్రాగునీటి సమస్య కూడా తలెత్తే అవకాశాలు ఉన్నట్లు ఆయన పేర్కొన్నారు. ఉన్న బోర్లలో నీరు రాక నిలిచిపోవడంతో రైతుల తోటలు ఇలాపెంచుకోవాలో అనేఆవేదన వ్యక్తమగుచున్నది. ప్రస్తుతం అమరాపురం చెరువునకు కృష్ణ జలాలురాక కోసం ఈ ప్రాంత రైతాంగం ఎదురుచూస్తున్నారు. గత వైకాపా ప్రభుత్వంలో హంద్రీనీవా ద్వారా కృష్ణ జలాలను మడకశిర వరకు తీసుకుని వచ్చి చెరువుల నింపినట్లు ఆయన పేర్కొన్నారు. ప్రస్తుతం నియోజకవర్గ వ్యాప్తంగా కృష్ణ జలాల ద్వారా చెరువులను నింపడానికి మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామిలు కృషి చేయాలని కోరారు. దక్షిణ ఊటీగా మడకశిర నియోజకవర్గంలో పేరుగాంచిన అమరాపురం మండలంలోని వక్క, తమలపాకు తోటలను రక్షించడానికి సత్వరమే కృష్ణ జలాలను అమరాపురం చెరువుకు తీసుకొని వచ్చి రైతాంగాన్ని ఆదుకోవాలని ఎమ్మెల్యే ,మాజీ ఎమ్మెల్సీలను అమరాపురం ఎంపీపీ కోరారు. ఈ ప్రాంత రైతుల చిరకాల వాంఛ కృష్ణ జిల్లాలను సత్వరమే తీసుకుని వచ్చి రైతాంగాన్ని ఆదుకోవాలని ఆయన విన్నవించారు.

# సిమెంట్ రోడ్లతో...ఉగ్రారంపల్లికి నూతన శోభ

- మండల కన్వీనర్ బాలకృష్ణచౌదరి చేతుల మీదుగా పనులు ప్రారంభం

గోరంట్ల, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త


భూమి పూజ నిర్వహిస్తున్న మండల కన్వీనర్

గోరంట్ల తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ గుత్తా బాలకృష్ణచౌదరి ఆధ్వర్యంలో వానవోలు పంచాయతీ ఉగ్రారంపల్లి గ్రామంలో దాదాపు 20 లక్షల నిధులతో సిమెంట్ రోడ్ల నిర్మాణానికి మంగళవారం భూమిపూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర హస్తకళల డైరెక్టర్ సోమశేఖర్, టీడీపీ జిల్లా కార్యదర్శి నరేష్‌కుమార్, వానవోలు, గౌనివారిపల్లి, పాలసముద్రం సింగిల్‌విండో అధ్యక్షులు రమణ, బెల్లాల చెరువు చంద్ర, రవివెరావాన్, బిజెపి, జనసేన అధ్యక్షులు లక్ష్మీ నారాయణ, సంతోష్, నిమ్మల శ్రీధర్, సింగిల్ విండో డైరెక్టర్ శ్రీనివాసులు, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ రవినాయక్, డీలర్లు రాఘవానాయుడు, శ్రీనివాసులు, పంచాయతీ అధ్యక్షులు ధనంజయ్, రంగనాథం (కాంట్రాక్టర్) మాజీ డీలర్లు గోపాల్‌సింగ్, శివ, తెలుగు యువత మండల అధ్యక్షులు అచ్చుత్‌చౌదరి, జిలాన్‌బాషా, మాజీ ఎంపిటిసి, మాజీ సర్పంచు హరి, స్కూల్ చెర్మన్ రామాంజి, ఫిల్డ్ అసిస్టెంట్ సురేష్, శ్రీరాములు, ప్రభాకర్, లక్ష్మినారాయణ, శ్రీనివాసులు, రాజు, ప్రభాకర్, ఈశ్వర్, మేదర శ్రీనివాసులు, రోహిత్, చలం, హరీష్, సోమశేఖర్, అది, రమేష్, శ్రీనివాసులు, శ్రీశైలం శ్రీనివాసులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.


కార్యక్రమంలో పాల్గొన్న కూటమి నాయకులు

# పయ్యావుల కాలనీ-1లో తీరిన తాగునీటి సమస్య

-నూతన పైప్‌లైన్, కుళాయిలను ప్రారంభించిన టీడీపీ నాయకులు

ఉరవకొండ, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త


రిబ్బన్ కత్తిరించి పైప్‌లైన్, తాగునీటి కుళాయిలను ప్రారంభిస్తున్న పీఏసీఎస్ ఛైర్మెన్ ప్యారం కేశవానంద, టీడీపీ సీనియర్ నేత రేగటి నాగరాజు తదితరులు

ఉరవకొండ పట్టణంలోని కొలిమి లేఅవుట్ పయ్యావుల కాలనీ-1 లో తాగునీటి సమస్య పరిష్కార మైంది. ఇక్కడదాదాపు7 లక్షల రూపాయల వ్యయంతో నూతనంగా ఏర్పాటు చేసిన తాగునీటి పైప్‌లైన్, కుళాయిలను మంగళవారం అట్టహాసంగా జరిగిన కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మెన్ నరిశేటి విజయ భాస్కర్, పీఏసీఎస్ ఛైర్మెన్ ప్యారం కేశవానంద, పార్టీ సీనియర్ నేత రేగటి నాగరాజు, మాజీ ఎంపీపీ వి.సుంకరత్నమ్మ, మాజీ వైస్ ఎంపీపీ పి.రాజేష్, పార్టీ మండలకార్యదర్శి మోపిడిగోవిందు తదితరులు రిబ్బన్‌కత్తిరించి ప్రారంభించారు. ఈసందర్భంగా అక్కడ ఏర్పాటుచేసిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ పట్టణంలో కొలిమిలేఅవుట్‌లో ఇళ్లుకట్టుకున్నవారు కాలనీ ఏర్పాటైనప్పటి నుండి సరైన పైప్‌లైన్ వ్యవస్థలేక తాగునీటికి తీవ్ర ఇబ్బందులు పడుతూ వచ్చారన్నారు. ఈక్రమంలోనే రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, టీడీపీ సీనియర్ నేత పయ్యావుల శ్రీనివాసులు ప్రత్యేక చొరవ తీసుకొని నూతన పైప్‌లైన్, తాగునీటి కుళాయిలు ఏర్పాటు చేయించారన్నారు. పట్టణంలో ఎక్కడా తాగునీటి సమస్య లేకుండా అవసరమైన చర్యలు చేపడుతూనే ప్రతిరోజూ నీటిని అందిస్తున్నారన్నారు. కాగా కాలనీ ప్రజలు పయ్యావుల సోదరులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం వార్డు సభ్యురాలు బోయ లక్ష్మిదేవి, టీడీపీ నాయకులు కె.ఖలంధర్, పల్లా నరసింహులు, బి.గోపాల్, పామిడి నూర్, నిమ్మల ప్రసాద్, కాలనీకు చెందిన వడ్డే మారెన్న, కుమ్మరి నాగరాజు, దొడ్డనగౌడ్, మరిచేడు ఎర్రిస్వామి, ఫోటో స్టూడియో మల్లికార్జున, యారాకుల ఈరన్న తదితరులు పాల్గొన్నారు.


నూతన కుళాయిలవద్ద మహిళలకు బిందెలతో నీటిని అందిస్తున్న దృశ్యం

# బ్రహ్మోత్సవాల సందర్బంగా నిర్వహించిన పోటీలకు విశేష స్పందన

- పరిశీలించిన మఠం ఉత్తరాధికారి, సహాయ కమీషనర్


పోటీలో పద్యాలు చదువుతున్న విద్యార్థి. చిత్రంలో ఉత్తరాధికారి డా॥కరిబసవరాజేంద్రస్వామి, సహాయ కమీషనర్ గంజి మల్లికార్జున ప్రసాద్

ఉరవకొండ, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త

ఉరవకొండ పట్టణంలోని ప్రసిద్ధ గవిమఠ సంస్థానంలో వెలసిన చంద్రమౌళీశ్వరస్వామి (కరిబసవరాజేంద్రస్వామి) బ్రహ్మోత్సవాల సందర్బంగా మంగళవారం విద్యార్థులకు వివిధ విభాగాలు, అంశాల్లో నిర్వహించిన పోటీలకు విశేష స్పందన కనిపించింది. మఠం పీఠాధిపతి జగద్గురు చెన్నబసవరాజేంద్రస్వామి ఆదేశాలతో ఉత్తరాధికారి డా॥కరిబసవరాజేంద్రస్వామి, సహాయ కమీషనర్ గంజి మల్లికార్జున ప్రసాద్


పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు

ఆధ్వర్యంలో నిస్వార్ధ ఫౌండేషన్ ఛైర్మెన్ తాటికొండ వెంకట్ పర్యవేక్షణలో మఠం ఆవరణంలో పోటీలు జరుగగా విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. పోటీలు సబ్ జూనియర్, జూనియర్, సీనియర్ విభాగాల్లో 4వతరగతి మొదలు ఇంటర్ ఆపై చదువుతున్న విద్యార్థులకు మఠం వ్యవస్థాపకులు జగద్గురు కర్తృకరిబసవరాజేంద్రమహాస్వామి చరిత్ర-గవిమఠం విశిష్టతపై వ్యాసరచనపోటీలు, శివభక్తి పాటలు నీతి పద్యాలు, ముగ్గుల పోటీలు, గవిమఠం పీఠాధిపతుల వేషధారణ, జీవిత చరిత్ర పోటీలు జరిగాయి. పోటీల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు విభాగాలు, అంశాల వారిగా ఈనెల 26వ తేదీన రథోత్సవం అనంతరం జరిగే కార్యక్రమంలో బహుమతుల దాత మఠంనాగభూషణ నేతృత్వంలో ప్రోత్సాహకాలు పంపిణీ జరుగనుంది. ఈకార్యక్రమంలో పోటీల న్యాయ నిర్ణేతలు కరణం శ్రీనివాసరావు, శ్రీదేవి, చౌడప్ప, శంకరయ్య, నిర్మల, శైలజ, పద్మావతి, మౌనిక, రాధ, నీలిమ, పృథ్వీ, శ్రీనివాసులు, చంద్రమోహన్ తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి విక్రయాలు... దొంగతనాలు చేసే ముఠా అరెస్ట్

-గంజాయితో పాటు బంగారం, నగదు స్వాధీనం

-అర్బన్ సిఐ రామారావు


గంజాయి విక్రేతలను అరెస్ట్ చేసిన దృశ్యం

గుత్తి, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త


స్వాధీన పరుచుకున్న గంజాయి, నగదు, బంగారం

గుత్తి అర్బన్ సర్కిల్ పరిధిలో గంజాయిని విక్రయిస్తూ, దొంగతనాలకు పాల్పడే ముఠాను అరెస్ట్ చేసినట్లు అర్బన్ సిఐ రామారావు తెలిపారు. పదిమంది నిందితులను అరెస్ట్ చేసి వారి వద్ద గంజాయి, నగదు, బంగారం స్వాధీనపరచుకున్నట్లు తెలిపారు. స్థానిక కార్యాలయంలో మంగళవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన వివరాలు వెల్లడించారు. గతకొంతకాలంగా మండలంలోని కొత్తపల్లి గ్రామానికి చెందిన నరేష్, ముంబైనుండి గంజాయిని కొనుగోలుచేసి గుత్తిపరిసరప్రాంతాలలో విక్రయిస్తూ, దొంగతనాలుకూడా పాల్పడుతుండే వాడన్నారు. ఇతనితో పాటుగా గుత్తి మున్సిపాలిటీకి చెందిన గోవర్ధన్, షేక్‌జాఫర్, బ్రిజేష్, నగదాని వంశీ, షేక్ దాదా ఖలందర్, కిరణ్‌కుమార్, సాకే యోగేంద్ర, అంజి, విజయ్‌బాబు ఓ ముఠాగా ఏర్పడి పట్టణంతో పాటు గ్రామీణ ప్రాంతాల్లో గంజాయిని విక్రయిస్తూ, దొంగతనాలకు పాల్పడేవారన్నారు. అందిన సమాచారం మేరకు దాడులు నిర్వహించి తురకపల్లి సమీపంలో రైల్వే బ్రిడ్జి వద్ద వారిని అరెస్ట్ చేశామన్నారు. ఈ సందర్భంగా వారి వద్ద నుండి 2.5 కిలోల గంజాయి, నాలుగు లక్షల విలువైన 2.5 తులాల బంగారం, 20 వేల రూపాయల నగదును స్వాధీనం చేసుకున్నట్లు సిఐ వివరించారు. ఈ సమావేశంలో ఎస్ఐలు సురేష్‌బాబు, అమీర్‌ఖాన్, సిబ్బంది పాల్గొన్నారు. గుత్తి పోలీసుల విధి నిర్వహణ పట్ల జిల్లా ఎస్పి జగదీష్ వారిని అభినందించారు.

# జన గణనను పకడ్బందీగా నిర్వహించండి

పుట్టపర్తి, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త

జనగణన కార్యక్రమాన్ని అధికారులు పకడ్బందీగా నిర్వహించాలని శ్రీ సత్య సాయి జిల్లా జాయింట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ సంబంధిత అధికారులకు సూచించారు. మంగళవారం జనగణన - 2027 సన్నాహక శిక్షణా కార్యక్రమం పుట్టపర్తి మండలం బీడుపల్లిలోని సంస్కృతి స్కూల్ ఆఫ్ ఇంజనీరింగ్‌లో జెసిమౌర్య భరద్వాజ్ డీఆర్వో ఇతర ఉన్నతాధికారులతో కలిసి ప్రారంభించారు. ప్రారంభించారు. జనగణన (సెన్సెస్) - 2027 ప్రక్రియపై మూడు రోజుల రాష్ట్ర స్థాయి శిక్షణ కార్యక్రమం ఫిబ్రవరి 24 నుండి 26 వరకు మూడు రోజుల పాటు కొనసాగుతుంది. జిల్లాలోని ఆర్డీఓలు, మున్సిపల్ కమిషనర్లు, తహశీల్దార్లు, ఎంపీడీఓలు, ఏఎస్ఓలు, టీపీఓలు మరియు కంప్యూటర్ ఆపరేటర్లు ఈ శిక్షణలో పాల్గొన్నారు. రాబోయే జనగణనను పకడ్బందీగా నిర్వహించడం, డేటా సేకరణలో సాంకేతికత వినియోగం, క్షేత్రస్థాయి విధుల్లో తప్పులు దొర్లకుండా అధికారులకు పూర్తి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ, జనగణన ప్రక్రియలో డేటా సేకరణ అత్యంత కీలకమని, అధికారులు సమన్వయంతో పనిచేసి ఈ ప్రక్రియను విజయవంతం చేయాలని దిశానిర్దేశం చేశారు.

# త్రాగు నీటి కోసం మహిళలు ధర్నా

పరిగి ఫిబ్రవరి 24(ప్రభాత వార్త):


సచివాలయంలో వినతి పత్రం అందజేస్తున్న దృశ్యం

సత్యసాయి జిల్లా పరిగి మండల కేంద్రంలోని సచివాలయం 1పరిధిలోని, మహిళలు మంగళవారం నీటి సమస్యను పరిష్కరించాలని రోడ్డు పై బైఠాయించి ఖాళీ బిందెలతో హిందూపురం నుండి మడకశిర వెళ్ళు రహదారి లో నిరసన వ్యక్తం చేశారు, ఈ ఆందోళనవల్ల కొద్దిసేపు ట్రాఫిక్ కు అంతరాయం ఏర్పడి రోడ్డు పై వాహనాలు నిలిచిపోయి, వాహన చోదకులు తీవ్రఇబ్బందులు పడ్డారు,తదనంతరం తమ సమస్యను వెంటనే పరిష్కరించాలని సచివాలయం లో వినతిపత్రం అందజేసి ఆందోళన విరమించారు.

# ఉరవకొండ జూనియర్ సివిల్ జడ్జీ కోర్టుకు మళ్లీ బాంబు బెదిరింపులు..!

-12.22 పేలుతుందన్న ఈ-మెయిల్‌తో నిలిచిన విచారణలు, కోర్టు కార్యకలాపాలు-జడ్జీ ఆదేశాలతో ముమ్మర తనిఖీలు చేపట్టి ఏమీ లేదని తేల్చిన ఎస్ఐ, సిబ్బంది -కేవలం నెలరోజుల వ్యవధిలోనే 3వ సారి కోర్టుకు బాంబు బెదిరింపుల కలకలం

ఉరవకొండ, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త


ఉరవకొండ కోర్టులో బాంబుల కోసం గాలిస్తున్న ఎస్ఐ పి.జనార్ధననాయుడు సిబ్బంది

ఆర్ డీ ఎక్స్ బాంబు పెట్టామని వచ్చిన ఈ-మెయిల్ ఉరవకొండ పట్టణంలోని జూనియర్ సివిల్ జడ్జీ కోర్టులో మరొకమారు కలకలం


విలేఖరులతో మాట్లాడుతున్న బార్ అసోసియేషన్ అధ్యక్షులు రాజశేఖర్‌బాబు

రేపింది. కోర్టుల్లో బాంబులు పెట్టామని అది సరిగ్గా 12.22 గంటలకు పేలుతాయని జిల్లా కోర్టు ఈ-మెయిల్ రావడం తో జిల్లా కోర్టు నుండి సమాచారం రావడంతో కేసుల విచారణలను ఎక్కడికక్కడ నిలిపివేసిన మేజిస్ట్రేట్ డి.దుర్గాకళ్యాణి, అడ్వకేట్లు, సిబ్బంది కోర్టుబయటికి వచ్చేశారు. మేజిస్ట్రేట్ ద్వారా సమాచారం అందుకున్న ఎస్ఐ పి.జనార్ధననాయుడు సిబ్బంది కోర్టుకు చేరుకొని కోర్టు హాల్‌తోపాటు అన్నిగదులు, ఆవరణాన్ని క్షుణ్ణంగా తనిఖీచేసిఎక్కడా బాంబుల ఆనవాళ్ళు లేవని తేల్చగా అందరూ ఊపిరి పీల్చుకున్నారు. దీంతో బెదిరింపు ఈ-మెయిల్‌లో బాంబుపేలుతుందని ఇచ్చిన సమయం ముగిశాక మేజిస్ట్రేట్, అడ్వకేట్లు, కోర్టు సిబ్బంది కోర్టులోకి వెళ్లి యధాతథంగా విచారణలు, కార్యకలాపాలు చేపట్టారు. కాగా ఈనెలలో ఇప్పటికే కోర్టులో బాంబులు పెట్టామని అవి పేలే సమయాన్ని కూడా ప్రకటిస్తూ కోర్టులకు బెదిరింపు ఈ-మెయిల్ రావడం విశేషంగాచెప్పాలి. ఈసందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షులు రాజశేఖర్‌బాబు స్థానికమీడియాతో మాట్లాడుతూ కోర్టుల్లో బాంబులు పెట్టామని వస్తున్న బెదిరింపు ఈ-మెయిల్‌లు ఎవరు, ఎక్కడి నుండి పంపిస్తున్నారో తెలుసుకొని పోలీసులు, అనుబంధ విభాగాలు వారి ఆటకట్టించాలన్నారు. ఈ-మెయిల్ బెదిరింపులతో కోర్టుల విలువైన సమయం వృధా అయివిచారణలు ఆగిపోయికక్షిదారులు ఇబ్బందులు పడాల్సి వస్తోందన్నారు.

# సరిహద్దు రాళ్ళను పరిశీలిస్తున్న జిల్లా అటవీ అధికారులు

డి.హిరెహాళ్ ఫిబ్రవరి 24 ప్రభాతవార్త


జాయింట్ ఎల్‌పి నంబర్‌ను పరిశీలిస్తున్న ఫారెస్ట్ అధికారులు

భూ రీ సర్వేలో భాగంగా రైతుల పొలాలకు అటవీ ప్రాంతం జాయింట్ ఎల్‌పి నంబర్ కేటాయించడంతో ఈ తప్పిదాన్ని సరిదిద్దాలని రైతులు ప్రభుత్వాన్ని కోరారు. మంగళవారం డి.హిరెహాళ్ మండలం మలప నగుడి గ్రామం పొలంలో అటవీ శాఖ ఎల్పీ నంబర్ రైతుల పొలాలకు ఇవ్వడం జరిగిన తప్పిదంను సరిదిద్దేందుకు జిల్లా అటవీ శాఖ అధికారులు స్థానిక మండల సర్వే రవితేజ, విఆర్ఓ బాలాజీ నాయక్ లతో కలిసి రైతుల సమక్షంలో పరిశీలించారు. రైతు పొలాలకు అటవీ ప్రాంతం జాయింట్ ఎల్ పి నంబర్లు 1, 2, సర్వే నెంబర్లు ను జిల్లా అటవీ శాఖ అటవీ ప్రాంతం, రైతుల పొలాలు చిత్రపటాల ఆధారంగ సర్వే నంబర్లను క్షుణ్ణంగా పరిశీలించారు. గతంలో బాధిత రైతులు ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు దృష్టికి తీసుకెళ్లగా ఆయన అటవీశాఖ అధికారులతో చర్చించి సమస్యను పరిష్కరించాలని ఆదేశించడం జరిగింది. ఆయన ఆదేశాల మేరకు జిల్లా అటవీశాఖ అధికారులు స్థానిక ల్యాండ్ సర్వేయర్, రెవెన్యూ అధికారులతో ఈ పరిశీలనను చేపట్టారు. బాధిత రైతులు భూరి సర్వే ద్వారా తమ పొలాలకు ఎలాంటి నష్టం వాటిల్లకుండ సమస్యను సకాలంలో పరిష్కరించే ఆదుకోవాలని అటవీ శాఖ అధికారులకు విన్నవించారు.

# "మరుగు"న దోచేయడానికే మరుగుదొడ్లు నిర్మాణ పనులు ఆలస్యం..

- రెండు సంవత్సరాలైన పూర్తి కానీ యస్సి హాస్టల్ మరుగుదొడ్లు నిర్మాణ పనులు
- నాసిరక నిర్మాణాలు చేసిన నోరు మెదపని అధికారులు
- మరుగుదొడ్లను నిర్మించటంలో ఆలస్యం ఎందుకని విద్యార్థుల తల్లిదండ్రుల ఆరోపణ


అసంపూర్ణాంగా ఉన్న మరుగుదొడ్లు నిర్మాణం

శెట్టూరు, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త

విద్యాభివృద్ధి కోసం ప్రభుత్వంకోట్లు వెచ్చించి ప్రభుత్వ పాఠశాలలు, వసతి గృహాలలో విద్యార్థులకు మెరుగైన మౌలిక సదుపాయాలను కల్పించి ప్రయివేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు కూడా ఉండాలని వసతిగృహాలలోనైతం విద్యార్థులకు స్నానపు గదులు,మరుగుదొడ్లు మెరుగ్గాఉండాలని ప్రభుత్వం ఆకాంక్షించింది. అయితే శెట్టూరు మండలంలోప్రభుత్వ ఆశయానికి తూట్లు పొడుస్తూ అక్కడి అధికారులు వ్యవహరిస్తున్నారు.మండల కేంద్రంలో స్థానిక యస్సి హాస్టల్ లో విద్యార్థుల కోసం ప్రభుత్వం చేపడుతున్న మరుగుదొడ్ల నిర్మాణాల్లో తమ కళ్లెదుటే నాసిరకంగా నిర్మాణపనులు జరుగుతున్న పట్టించుకోలేని పరిస్థితుల్లో అధికారులు ఉంటున్నారు. నిర్మాణ పనులను పర్యవేక్షించాల్సిన అధికారులు పరిశీలించక పోవటంతో ఆంతర్యమేమిటో అని విద్యార్థుల తల్లిదండ్రులు చర్చించు కొంటున్నారు.ప్రస్తుతం ఎమ్మెల్యే చొరవతో రూ.12లక్షల వ్యయంతో నాలుగు యూనిట్లుగాఒక్కొక్క యూనిట్ కు రూ.3లక్షల చొప్పున స్వచ్ఛభారత్ మిషన్ గ్రాంట్ ద్వారా మరుగుదొడ్లు మంజూరు చేశారు.ఈ నిర్మాణ పనులను ఓ బడా కాంట్రాక్టర్ నాసిరకంగా ఉన్న సిమెంట్ ఇటుకులతో పనులు చేపట్టారు. చేపట్టిన పనులకు సిమెంట్ పూతలుకూడా వేశారు.ఇప్పటికీ ఆ మరుగుదొడ్లు అసంపూర్తిగానే ఉన్నాయి.ఎప్పుడు పూర్తీ చేస్తారో విద్యార్థులకు ఎప్పుడు ఉపయోగంలోకి వస్తాయోనని విద్యార్థుల తల్లిదండ్రుల్లో పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.నాసిరకంగా గోడలు నిర్మించి వాటికి సిమెంట్ పూతలు పూసినప్పటికి ఈ విషయంపై అధికారులుగాని,ప్రజా ప్రతినిధులు గాని,ఎవ్వరూ కూడా నోరు మెదపకుండా ఉన్నారని విద్యార్థుల తల్లిదండ్రులు వాపోయారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి విద్యార్థులకు సకాలంలో మరుగుదొడ్ల ఉపయోగంలోకి తీసుకు రావాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరారు.

03ATP24 FF_03ATP24 FF.qxd 24-02-2026 PM 11:19 Page 1



# కూటమి ప్రభుత్వం పై తప్పుడు విమర్శలు మానుకో...
## టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు ఆదినారాయణ

బుక్కరాయసముద్రం, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త

కూటమి ప్రభుత్వం పై తప్పుడు విమర్శలు మానుకోవాలని రాబోయే ఎన్నికల్లో ఏ పార్టీ తరుపున పోటీచెయ్యాలో ఆలోచించుకో అని టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు దండువారిపల్లి బండి ఆదినారాయణ ఆరోపించారు. మంగళవారం ఆయన వేలేకర్లతో మాట్ల డుతూ కొందరు రాజకీయనాయకలు ఉనికిని కాపాడుకు నేందు కు ఆజ్యాంగ విలువలతో ప్రజాదరణ పొందిన కూటమి ప్రభుత్వం పై ఓ రాజకీయ నాయకుడు మాట్లడడం సరైయింది కాదన్నారు.2024లో ఎమ్మెల్యే గా పోటీచేసినప్పుడు నీకు దక్కిన ప్రజాదరణ ఎంతో గుర్తుచేసుకోవాలన్నారు.ప్రస్తుతం మీరు పనిచేస్తున్న పార్టీలో మీ పార్టీ నాయకులే విసికించుకుంటున్నారు .ఇంతవరకు మీ పార్టీ నాయకుల్లో ఇప్ప టికి కొంతమం ది తో సమా వేశాలు నిర్వహించలేదు. నియోజకవర్గంలో నీకు ప్రజలు రెండుసార్లు అవకాశం ఇస్తే నీవు చేసింది ఏమిటి, కూటమి ప్రభుత్వం పై బురద జల్లితే నీ అబా ద్దాలు, నీతిమాలిన వ్యాఖ్యలు ఎవరూ నమ్మరు. ఎందు కంటే ప్రజలు ప్రజా నాయకుల నోటి వెంట చట్ట సభ ల్లోనూ పత్రికా సమావేశాల్లోను సంస్కారవంతమైన భాష వింటున్నారు.దేశం మెచ్చిన నాయకుడు మా చంద్రబా బునాయుడు,ఎలా పడితే అలా మాట్లడడం పద్ధతికాదు ప్రజలు అన్నీ గమనిస్తూ ఉన్నారు.



టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు ఆదినారాయణ

# ఓరియంటేషన్ ట్రైనింగ్ ప్రోగ్రాం

అనంతపురం న్యూటౌన్, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త

ఉమ్మడి అనంతపురం, ఉమ్మడి కర్నూలు జిల్లాల ఎంఈఓ-1, ఎంఈఓ-2లకు జిఎల్ఎఫ్, కెపాసిటీ బిల్డిం గ్ అంశాల మీద ఓరియంటేషన్ ట్రైనింగ్ ప్రోగ్రాం మంగళవారం, బుధవారం రీజినల్ ట్రైనింగ్ సెంటర్ కొర్రపాడు, విజయభారతి బి.ఎడ్ కాలేజ్‌లో రెండు రోజుల రెసిడెన్షియల్ శిక్షణా కార్యక్రమం జరుగుచున్నది.

ఇందులో ప్రధానంగా (1) ఎఫ్ఎల్ఎన్ ఫలితాలను మెరుగుపర చడంలో ఎంఈ ఓల నాయకత్వ పాత్రపై శిక్షణ(2), సీఆర్పీలు, పాఠశాల బృందాలకు మార్గ నిర్దేశం చేయడం. ఈ అంశాల మీద శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణా కార్యక్ర మానికి స్టేట్ అబ్జర్వర్ వెంకటేశ్వర్లు విచ్చేసి పరిశీలించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో అనంతపురం, సత్య సాయి, కర్నూలు, నంద్యాల జిల్లాల అన్ని మండలాల ఎం ఈఓ వన్, ఎంఈఓ-2లు పాల్గొన్నారు. ఈ శిక్షణ కార్యక్రమానికి అనంతపురం, పెనుగొండ ఉప విద్యాశాఖ అధి కారులు శ్రీనివాసరావు జాన్ రెడ్డప్ప, బుక్కపట్నం డైట్ కళాశాల ప్రిన్సిపల్ రామకృష్ణ సమగ్ర శిక్ష సీఎంవో చం ద్రశేఖర్ హెడ్మాస్టర్ రామాంజనేయులు, రిసోర్స్ పర్సన్‌లు రంగ నాయకులు, సురేష్, నాగరాజు, మహేష్, సి నారా య ణ, శైలజ, ఎస్ గోవిందప్ప, రుతు పూర్ణరెడ్డి, సి.అమరేంద్ర, ఎంకే నభి తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న అధికారులు



కార్యక్రమంలో పాల్గొన్న ఎంఈఓ వన్, ఎంఈఓ-2లు

# టెట్ రద్దుపై పార్లమెంట్ ఉభయ సభల్లో ప్రస్తావించండి
## - ఎంపిని కోరిన ఏపిటిఎఫ్ నేతలు

అనంతపురం న్యూటౌన్, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త

టెట్ రద్దుపై పార్లమెంట్ ఉభయ సభలోను మాట్లాడాలని కోరుతూ అనంతపురం ఎంపి అంబికా లక్ష్మి నారాయణను ఏపీటీఎఫ్ నేతలు కోరారు. ఈ సందర్భంగా మంగళవారం ఎంపికి వినతిపత్రం అందిం చారు. ఈ విషయాన్ని పార్లమెంట్‌లో ఖచ్చితంగా ప్రస్తావిస్తానని ఉపాధ్యాయులకు న్యాయం చేస్తానని పార్లమెంట్ సభ్యులు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి గౌని పాతిరెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు అశోక్ కుమార్, జిల్లా అధ్యక్షులు నరేష్ కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి మోహన్ రెడ్డి, సత్యసాయి జిల్లా అధ్యక్షులు కె.శ్రీనివాసులు, రాష్ట్ర జీవోల కమిటీ మెంబర్ గురురాజా, జిల్లా సబ్ కమిటీ సభ్యులు రామకృష్ణ, శింగనమల సూర్యనారాయణ, రాష్ట్ర కౌన్సిలర్లు శివారెడ్డి, పుల్లయ్య, మదన్ మోహన్, జె.వెంకటేశులు, బి.రవి, ఆడిట్ కన్వీనర్ లక్ష్మినారాయణ, కోదండ, హిమగిరి వరప్రసాద్, సాంస్కృతిక కమిటీ సభ్యులు గోపాల్ నాయక్, అకడమిక్ మానిటరింగ్ కమిటీ సభ్యులు యల్లప్ప, ఏపీటీఎఫ్ సీనియర్ నాయకులు సుబ్బారావు, సంగప్ప, చిదంబర రెడ్డి వివిధ మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



ఎంపి అంబికా లక్ష్మినారాయణకు వినతి పత్రం అందజేస్తున్న ఏపిటిఎఫ్ నేతలు

# విజయవంతమైన మూడో దశ స్కిల్ ప్యాలవర్ హ్యాకథాన్

అనంతపురం, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త బ్యూరో

కేఎల్ డీమ్డ్ టు బీ యూనివర్సిటీ 2025-26 విద్యా సంవత్సరానికి సంబంధించిన స్కిల్ ప్యాలవర్ హ్యాకథాన్ మూడో దశను విజయవంతంగా నిర్వహించా రు. ఇంజినీరింగ్, బిసిఎ, ఎంసిఎ ప్రీఫైనల్ ఇయర్ విద్యార్థులకు పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా ప్రయోగిక నైపుణ్యాలు అందించడం ఈ కార్యక్రమ లక్ష్యంగా కొనసాగింది. మూడు దశల విధానంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో లెర్నథాన్, అంతర్గత సమీక్ష అనంతరం, ఫిబ్రవరి 21, 28 తేదీల్లో హ్యాకథాన్ సమీక్ష జరుగుతున్నట్లు నిర్వహకులు తెలిపారు. తొలి విడతలో విద్యార్థులు తమ ప్రోటోటైప్‌లను పరిశ్రమ నిపుణుల ముందు ప్రదర్శించగా, ఆవిష్కరణ, సాంకేతిక దృఢత్వం, ప్రాయోగిక ఉపయోగం వంటి అంశాలపై మూల్యాంకనం నిర్వహించారు. ఉపకులపతి డా.జి.పర్ధసారథి వర్మ మాట్లాడుతూ.. ప్రాయోగిక బోధన విద్యార్థులను పరిశ్రమ సవాళ్లకు సిద్ధం చేస్తుందని తెలిపారు. ఎఐ, మెషిన్ లెర్నింగ్, క్లౌడ్, సైబర్ సెక్యూరిటీ తదితర విభాగాల్లో ప్రాజెక్టులు ప్రదర్శించారు. ప్రముఖ సంస్థల నిపుణులు మూల్యాంకనకర్తలుగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ప్రిన్సిపాల్ డా.వి.రాజేష్ నేతృత్వంలో, డీన్ డా.ఎ.శ్రీనాథ్ మార్గదర్శకత్వంలో నిర్వహించారు.

# ఇంటర్ పరీక్షలకు 359 మంది గైరహాజరు

అనంతపురం న్యూటౌన్, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త

జిల్లాలో మంగళవారం నుండి ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం పబ్లిక్ పరీక్షలు 64 పరీక్ష కేంద్రాలలో ప్రారంభమైనవి. ఈరోజు జరిగిన పరీక్షలకు (జనరల్ విద్యార్థులు) 20,919గాను 20,588 మంది హాజరు కావడం జరగగా, 331 మంది గైర్హాజర్ కావడం జరిగింది. ఒకేషనల్ విద్యార్థులు 1,900 గాను 1,872 మంది హాజరు కావడం జరగగా, 28 మంది గైర్హాజర్ కావడం జరిగింది. కన్వీనర్ ప్రాంతీయ పర్యవేక్షణాధికారి 05 పరీక్షా కేంద్రాల ను, జిల్లా వృత్తి విద్యా శాఖాధికారి యస్.వి.యస్. గురవయ్య చెట్టి 06 పరీక్షా కేంద్రాలను, పరీక్షల నిర్వహణ కమిటీ సభ్యులు 4 పరీక్షా కేంద్రాలను, సిట్టింగ్ స్క్వాడ్ సభ్యులు 08 పరీక్షా కేంద్రాలను, ఫ్లైయింగ్ స్క్వాడ్ సభ్యులు 10 పరీక్షా కేంద్రాలను తనిఖీ చెయ్యడం జరిగిందని, పరీక్షలను సిసి కెమెరాల పర్యవేక్షణలో పకడ్బందీగా నిర్వహించడం జరిగిందని, జిల్లాలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు లేకుండా పరీక్షలు ప్రశాంతంగా జరిగాయని కన్వీనర్, జిల్లా పరీక్షల నిర్వహణ కమిటి, ప్రాంతీయ పర్యవేక్షణాధికారి యం. వెంకటరమణ నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు.



పరీక్షలు జరుగుతున్న తీరును పరిశీలిస్తున్న అధికారులు

# మార్చి 1న 5వ, ఇంటర్, ఐఐటి నీట్ ప్రవేశ పరీక్ష

అనంతపురం న్యూటౌన్, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఆధ్వర్యంలో నడుపుతున్న సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాలలో (అంబేద్కర్ గురుకులం) 5వ తరగతి, ఇంటర్మీడియెట్ మొదటి సంవత్సరం, ఐఐటి నీట్ పరీక్ష ఈ ఆదివారం మార్చి 1న జరుగును, 5వ తరగతికి ఉదయం 9:30 ఎఎం నుంచి 11:00 ఎఎం వరకు, ఇంటర్మొదటి సంవత్సరంకి 12:00పిఎం నుంచి 1:30పిఎం వరకు జరుగును. ఐఐటి నీట్ పరీక్ష 3:00 పిఎం నుంచి 4:30పిఎం వరకు జరుగును. కావునపరీక్షా కేంద్రానికి విద్యార్థులు గంట ముందు చేరుకోవాలని సాంఘీక సంక్షేమ గురుకుల విద్యాలయాలు జిల్లా సమన్వయ అధికారి ఒక ప్రకటన ద్వారా తెలిపారు. అలాగే 2 మార్చి 2026న 6వ తరగతి నుంచి 10వ తరగతి వరకు ఖాళీగా ఉన్న సీట్లకు జరగాల్సిన ప్రవేశ పరీక్షను హెడ్ ఆఫీస్ వారు మార్చి 8(ఆదివారం)కి మార్చడం జరిగిందని, కావున విద్యార్థుల తల్లిదండ్రులు మారిన పరీక్ష తేదిని గమనించాలని అధికారి కె.జయలక్ష్మి తెలియజేశారు.

# ఎస్‌వి ఐటిలో జెన్ జెడ్ ప్లేస్ మెంట్ డ్రైవ్



ఎంపికైన విద్యార్థులతో ఎస్వీ ఐటి యాజమాన్యం

రాప్తాడు, ఫిబ్రవరి 24 (ప్రభాతవార్త)

రాప్తాడు మండల పరిధిలోని హంపాపురం దగ్గర ఉన్న శ్రీ వెంకటేశ్వర ఇంజనీరింగ్ కళాశాలలో జెన్ జెడ్ ప్లేస్ మెంట్ కార్యక్రమంను నిర్వహించామని కరస్పాండెంట్ విబీఆర్.శర్మ పేర్కొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఈ జెన్ జెడ్ ప్లేస్‌మెంట్ డ్రైవ్ ఉత్సాహభరితంగా జరిగిందన్నారు. ఈ డ్రైవ్‌లో 21 మంది విద్యార్థులు ఎంపికయ్యారని తెలిపారు. ఎస్వీ ఐటి కళాశాల ప్రతిష్టను మరింతగా పెంచారని అభినందించారు. పరిశ్రమ అవసరాలపై విద్యార్థుల్లో అవగాహన పెంపొందించేందుకు ఇలాంటి ప్లేస్‌మెంట్ కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్వీఐటి చైర్మన్ బీ.వి కృష్ణారెడ్డి వైస్ చైర్మన్ వెన్నెపూస రవీంద్ర రెడ్డి ఎం.డి.శ్రీ వెన్నెపూస, రమాకాంత్ రెడ్డి ప్రిన్సిపల్ డా.టి.విష్ణు వర్ధన్ పాల్గొన్నారు. ప్లేస్‌మెంట్ ఆఫీసర్ కె.సత్యవర్ధన్ రెడ్డి, శశాంక్ ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# తిమ్మాపురం రైతు సేవా కేంద్రంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం

కూడేరు, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త

మండల పరిధిలోని తిమ్మాపురం గ్రామపంచాయతీ రైతు సేవా కేంద్రం యందు మంగళవారం మండల వ్యవసా య అధికారి శుభకర్ ఆధ్వర్యంలో పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని రైతులతో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన రైతులతో సమావేశ మై మాట్లాడుతూ రబి పంటల సాగులో తీసుకోవలసిన మెలకువలు గురించి రైతులకు అవగాహన కల్పించారు. అలాగే రైతులు తప్పనిసరిగా ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని తద్వారా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలు, రాయితీలు సకాలంలో పొందే అవకాశం ఉంటుందని రైతులకు సూచించారు. పీఎం కిసాన్ పథకం ద్వారా రైతులుకు అందుతున్న ఆర్థిక సహాయం అర్హతలు నమోదు విధానం గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారులు, సిబ్బంది, గ్రామ రైతులు పాల్గొన్నారు.



రైతులతో సమావేశమైన మండల వ్యవసాయ అధికారి.

# విద్యా ప్రమాణాలే పీఎంశ్రీ లక్ష్యం
## ఆత్మకూరు హైస్కూల్‌ను సందర్శించిన పీఎంశ్రీ జాయింట్ సెక్రెటరీ పీఎంశ్రీ జాయింట్ సెక్రెటరీ సచ్చిదానంద ప్రసాద్

ఆత్మకూరు ఫిబ్రవరి 24 ప్రభాతవార్త

కేంద్ర ప్రాయోజిత పీఎంశ్రీ పథకాన్ని విజయ వంతంగా అమలు చేయడం ద్వారా విద్యా ప్రమాణాలను మరింత మెరు గుపర్చేందుకు ఉపయోగపడు తుందని పీఎంశ్రీ జాయింట్ సెక్రెటరీ సచ్చిదానంద ప్రసాద్ పేర్కొన్నారు .మంగళ వారం మండల కేంద్రంలోని ప్రభుత్వ హైస్కూల్ ను పీఎంశ్రీ జాయింట్ సెక్రెటరీ సందర్శిం చారు. ఈ సందర్భ ంగా ఆయనకు ఉపాధ్యా యులు, విద్యార్థులు స్వాగతం పలికారు. అనంతరం పాఠశాల్లో అమలువుతున్న డిజిటల్ క్లాస్ రూం అమలు, కెమిస్ట్రీ,బయాలజీ ల్యాబ్‌ల విని యోగం, తరగతిలో టిఎల్ఎం వినియోగం, ఎక్సో జర్వి జిట్స్, గ్రంధాలయ వినియోగం,తాగునీరు సౌకర్యం, మధ్యాహ్న భోజనం ఏర్పాటు,ఒకేషనల్ కోర్సులు అందించే విధానం,క్రీడా ప్రాంగణంను ఉపాధ్యాయులు, అధికారులతో కలిసి పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా పీఎంశ్రీ జాయింట్ సెక్రెటరీ సచ్చిదా నంద మాట్లాడుతూ ప్రధాన మంత్రి స్కూల్ ఫర్ రైజింగ్ ఇండి యా పథకం గ్రామీణ ప్రాంత పాఠశాల బలో పేతానికి ఉపయో గపడుందని, అదే విధంగా విద్యార్థులకు ఉన్నత ప్రమాణాలతో కూడిన విద్యను అందించడానికి దోహద పడుతుందనా న్నరు. ఎక్స్ ప్లోరర్,ఫీల్డ్ విజిట్‌ల ద్వారా విద్యార్థుల్లో సృజనా త్మకత,విషయ పరిజ్ఞానం పెరు గుతుందని, విద్యార్థులకు ఎంతో ఉపయోగకరమైన పీఎంశ్రీ పథకాన్ని పూర్తిస్థా యిలో సద్వినియోగం అయ్యే లా చూస్తున్నా మన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి ప్రసాద్‌బాబు, జిల్లా ఏపీసీ శైలజ,రాష్ట్ర ఎస్ఎస్ఎ పరిశీలకులు సి,వి, రమణ,డి,ఈ చితంబరం, తహశీల్దార్ లక్ష్మినా యక్, ఎంపిడిఓ లక్ష్మినరసింహ,ఎంఈఓలు నరసిం హారెడ్డి, రామాంజినేయులు,హెచ్ఎం లక్ష్మిదేవి,హైస్కూల్ విద్యాకమిటీ అధ్యక్షుడు మందల బొమ్మ య్య,ఉపా ధ్యాయులు రామాంజినేయులు, కుమార్,శైల జ,పార్వతి, పద్మావతి,సుజాత,ఎస్ఐ గౌతమ్ తదితరులు పాల్గొన్నారు



పీఎంశ్రీ జాయింట్ సెక్రెటరీకి స్వాగతం పలుకుతున్న విద్యార్థు లు,ఉపాధ్యాయులు



విద్యార్థులతో మాట్లాడుతున్న పీఎంశ్రీ జాయింట్ సెక్రెటరీ

# అంకాలమ్మ కుంటెమ్మ అమ్మవార్లకు శాంతి పూజలు

పామిడి, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త

పట్టణ శివారు ప్రాంతం కొండూరు రోడ్డులో వెలసిన అంకాలమ్మ కుంటెమ్మ అమ్మవార్ల దేవాలయం నందు మంగళవారం శాంతి పూజలు నిర్వహించారు. పూజారి రాణి, నాగమ్మ, యోగి అమ్మవార్లను ప్రత్యేకంగా అలంకరించి అభిషేక పూజలు చేపట్టారు. మండల పూజ, అర్చనలు మహాదేవయ్య చేశారు. ఉరుముల వాయిద్యాలు, దప్పుల శబ్దాల మధ్య అమ్మవార్ల ఉత్సవ విగ్రహాలను ఊరేగింపు జరిపారు. పెద్దఎత్తున తరలివచ్చిన భక్తులు ప్రత్యేక అలంకరణలో దర్శనమిస్తున్న అంకాలమ్మ కుంటెమ్మ అమ్మావార్లను దర్శం చుకుని పూజలు చేపడుతూ హారతులు ఇచ్చారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. భక్తిభావంతో అంకాలమ్మ కుంటెమ్మ అమ్మవార్లను దర్శించుకుంటే కోరిన కోరికలన్నీ నెరవేరుతాయన్నది భక్తుల ప్రగాఢ విశ్వాసం.



.ప్రత్యేక అలంకరణలో దర్శనమిస్తున్న అంకాలమ్మ కుంటెమ్మ అమ్మవార్లు.

# కడదరకుంట గ్రామంలో ఘనంగా పెద్దమ్మ జాతర
## - పాల్గొన్న టిడిపి నేత శ్రీధర్ చౌదరి

కూడేరు, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త

మండల పరిధిలోని కడదరకుంట గ్రామంలో వడ్డెర్ల కులస్తులు మల్లెల వారి గోత్రంకు సంబంధించిన వడ్డెర్ల సంఘము వారంతా కలిసి ఐదు సంవత్సరాలకు ఒక్కసారి కడదరకుంట గ్రామంలో పెద్దమ్మ దేవరను నిర్వహిస్తున్నట్లు వడ్డెర్ల మల్లెల వారి సంఘ నిర్వాహకులు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అనంతపురం జిల్లా తెలుగు దేశం పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గుండారపు శ్రీధర్ చౌదరి హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వడ్డెర్లు ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కూడేరు మండల కన్వీనర్ బొగ్గుల మురళి, చోళసముద్రం గ్రామ సర్పంచ్ రమాదేవి, ఆమె భర్త వడ్డే రాజు,వడ్డే తిమ్మప్ప, పలు గ్రామాల వడ్డెర్ల కులస్తులు, మండల వ్యాప్తంగా తెలుగుదేశం పార్టీ నాయకులు జాతరలో పాల్గొన్నారు.



ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న టిడిపి నేత శ్రీధర్ చౌదరి

# త్రీ గాడ్స్ క్రియేషన్స్ బళ్లారి దుర్గమ్మ దేవి ఆల్బమ్‌ను విడుదల చేసిన:జి.కె.స్వామి
## బళ్లారి యువ ప్రతిభకు భక్తి సమర్పణ: కనక దుర్గమ్మ దేవి ఆల్బమ్ పాట ఆవిష్కరణ



ఆల్బమ్ విడుదల చేస్తున్న దృశం

బళ్లారి,ఫిబ్రవరి 24 ప్రభాతవార్త:

బళ్లారి నగరంలో భక్తి వాతావరణం నడుమ త్రీ గాడ్స్ క్రియేషన్స్ నిర్మించిన "బళ్లారి దుర్గమ్మ దేవి" భక్తి ఆల్బమ్ పాటను ఘనంగా ఆవిష్కరించారు. నగరంలోని ఇన్‌ఫాంట్రీ రోడ్డులో ఉన్న ఒక ఫంక్షన్ హాల్‌లో జరిగిన ఈ కార్యక్రమానికి భక్తులు, కళాకారులు,యువ ప్రతిభావంతులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న జికె ఫౌండేషన్ వ్యవస్థాపకుడు జికె స్వామి మాట్లాడుతూ, బళ్లారి జిల్లాలో డాక్యుమెంటరీ చిత్రాల నిర్మాణానికి నిధుల కొరత కారణంగా ఎంతో మంది యువకులు వెనుకడుగు వేస్తున్నారని పేర్కొన్నారు. మంచి కథా సామగ్రిని సిద్ధం చేస్తే తాను లేదా ఇతర నిర్మాతల సహకారంతో డాక్యుమె ంటరీలు,చిత్రాలు తీసేందుకు ఆర్థిక సహాయం అందిస్తానని హామీ ఇచ్చారు. యువత ప్రతిభను ప్రోత్సహించడం సమాజ బాధ్యత అని ఆయన అన్నారు. దుర్గమ్మ దేవి సిడి బండి రథోత్సవం సందర్భంగా ఈ భక్తి ఆల్బమ్‌ను విడుదల చేయడం దేవతకు అంకితం చేసినట్లేనని ఆయన పేర్కొన్నారు. అమ్మవారి ఆశీస్సులతో ఈ ఆల్బమ్‌కు మంచి ఆదరణ లభించాలని ఆకాంక్షించారు. ఆల్బమ్‌కు అలీ యాసిన్ మరియు అజిత్ కుమార్ దర్శకత్వం వహించగా,అనంత్ రెడ్డి మరియు రఘు సినిమాటోగ్రఫీ బాధ్యతలు నిర్వహించారు. కుమారి కావేరి రమేష్ పాటిల్ సాహిత్యం అందించగా, నృత్య దర్శకత్వాన్ని బిఇఎన్ఎస్ బబ్బు మరియు నవీన్ నిర్వహించారు. ఈ భక్తి గీతంలో రాణి మరియు ప్రషిత ప్రధాన పాత్రల్లో నటించారు. స్థానిక యువ ప్రతిభను వెలికితీసి భక్తి మార్గంలో ముందుకు తీసుకెళ్లే ప్రయత్నంగా ఈ ఆల్బమ్ నిలుస్తుందని నిర్వాహకులు తెలిపారు. బళ్లారి దుర్గమ్మ అమ్మవారి మహిమను ప్రతిబింబించే ఈ గీతం భక్తుల హృదయాలను తాకేలా రూపొందించబడిందని వారు పేర్కొన్నారు.


**CHANGE OF WIFE NAME**

I, KURUBA ADINARAYANA S/o KURUBA NAGANNA RESIDENT AT D.No. 4/838-1, SHIVA NAGAR, DHARMAVARAM TOWN & MANDAL, SRISATHYASAI (DIST). 515671. AP. I HAVE CHANGED MY WIFE NAME FROM CHINNA KRISHNAMMA KURUBA (OLD) W/o KURUBA ADINARAYANA HERE AFTER MY WIFE IS CALLED TO AS KURUBA CHENNA KRISHNAMMA (NEW NAME) W/o KURUBA ADINARAYANA.

**CHANGE OF NAME**

I,SUNIRA BEGUM SHAIK (Old Name) W/o Shaik Vali Basha Residing at D No 7-177-1, Near Amaravathi Apartments Bhairava Nagar Extension, Anantapur City & District, AP-515002.I have changed my name from SUNIRA BEGUM SHAIK (Old Name) to **JALAGADUGU SUNIRA BEGAM** (New Name), hence forth my name will be called as **JALAGADUGU SUNIRA BEGAM** for all purposes W/o Shaik Vali Basha

**బహిరంగ ప్రకటన**

ఇందుమూలంగా యావన్మందికి తెలియజేయడం ఏమనగా అనంతపురం జిల్లా గార్లదిన్నె మండలం కల్లూరు గ్రామం ఇంటి నెంబరు 9-292 నందు నివసించుచున్న షేక్ షాషావలి S/o షేక్ షేక్షావలి అనువారు నా క్లైయింట్ అయిన వృద్ధి హోమ్ ఫైనాన్స్, గుంతకల్లు బ్రాంచి నందు మార్ట్‌గేజ్ (Mortgage) కొరకు సంప్రదించుకున్నారు. సదరు షేక్ షాషావలి గారు కల్లూరు గ్రామం నుండి పామిడి పట్టణానికి జిరాక్స్ నిమిత్తం ఒరిజినల్ పత్రాలను బండి మీద తీసుకొని వస్తుండగా మార్గ మధ్యలో ఎదురు గాలికి బైక్ బ్యాగులో ఉన్న పత్రాలు ఎగిరిపోయాయి. పామిడిలో వెళ్ళి జిరాక్స్ కేంద్రం వద్ద చూడగా అక్కడ పత్రాలు కనిపించడం లేదు. తిరిగి మార్గమధ్యలో వెళ్ళి చూడగా అక్కడ కొన్ని పత్రాలు మాత్రమే దొరికాయి. కాని 371/2022 దాన దస్తావేజు అక్కడ ఎంతగా వెతికినా కనిపించలేదు. ఎంతగానో ప్రయత్నించినా సదరు విక్రయపత్రం 371/2022 కనపడలేదు. ఈ విషయం అయి సదరు పామిడి పోలీసు స్టేషన్ నందు కంప్లైంట్ ఇవ్వడం జరిగినది. (24/02/2026). సదరు ఎస్.ఐ.గారు విక్రయపత్రాలు 371/ 2022 కనబడుటలేదు అని, ఇకముందు కనపడే అవకాశం లేదు అని సర్టిఫికెట్ జారీ చేశారు. కావున ప్రకటన ద్వారా తెలియజేయడం ఏమనగా ఎవరు అయినా పైన తెలిపిన ఒరిజినల్ విక్రయ దస్తావేజు 371/2022 దొరికినచో మాయొక్క క్లైయింట్‌కు ఇవ్వవలసిందిగా కోరుతున్నాము.

**S. RASOOL, B.Com., LL.B.**
**NOTARY,GUNTAKAL, Ph. 9182836064**


# కన్నుల పండువగా పీఠాధిపతుల అడ్డపల్లకీ మహోత్సవం

**( మొదటి పేజీ తరువాయి )** పీఠాధిపతులు ఉరవకొండ మండల పరిధిలోని బూగదవి గ్రామంలో సోమవారం రాత్రి విడిది చేయగా శుక్రవారం అక్కడ పూజా కార్యక్రమాలు ముగించుకొని స్థానిక వెలిగొండ రస్తా వద్దనున్న విడిది మఠానికి చేరుకోగా ఘనంగా స్వాగతం లభించింది. మఠం సహాయ కమీషనర్, మేనేజర్ గంజి మల్లికార్జు న ప్రసాద్ ఆధ్వర్యంలో ఉత్తరాధికారి జగద్గురు కరిబసవరాజేంద్ర మహాస్వామి, ఆదోని చౌకీ మఠం కళ్యాణిస్వామి, సిద్ధగంగ మఠ శాఖామఠం అరుడూరు మఠం చెన్నబసవస్వామి, ఏజెంటు పి.రాజన్నగౌడ్, అర్చకుడు విరుపాక్షిస్వామి, వీరశైవ సమాజ పెద్దలు తదితరులు పీఠాధిపతికి పాదపూజ నిర్వహించి హారతులు పట్టారు. అనంతరం పూలతో ప్రత్యేకంగా అలంకరించిన పల్లకీలో పీఠాధిపతులు అశీనులుకాగా సహాయ కమీషనర్ గంజి మల్లికార్జున ప్రసాద్ పీఠాధిపతి కాలికి గండపెండేరాన్ని తొడిగి ఆశీర్వచనాలు పొందారు. మేళతాళాలు, మంగళవాయిద్యాల నడుమ గజలక్ష్మి (మఠం ఏనుగు) ముందు నడుస్తుండగా అడ్డపల్లకీ గ్రామోత్సవం గాంధీబజార్, చాబాల రోడ్డు గుండా వైభవంగా కొనసాగింది. దారి పొడువునా బాణా సంచా పేల్చుతూ భక్తులు పూలజల్లులు కురుపించగా పీఠాధిపతులను దర్శించుకొని అనేక మంది ఆశీస్సులు, ప్రసాదాలు పొందారు. వీరభద్రుడి వేషదారుల నృత్యాలు, వివిధ ప్రాంతాలకు చెందిన కళాకారుల నృత్యాలు, డోలు, డప్పు, చెక్కభజన కళాకారుల ప్రదర్శనలు, శివపార్వతులు, కాంతార నృత్యం ఈ ఏడాది గ్రామోత్సవంలో ప్రత్యేకంగా ఆకర్షణగా నిలిచాయి. ఈ కార్యక్రమంలో వీరశైవ సంక్షేమ సమాజం బాధ్యులు, మఠం సిబ్బంది పాల్గొనగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా యుపీఎస్ సీఐ బి.మహానంది, ఎస్ఐ పి.జనార్ధననాయుడు ఆధ్వర్యంలో సిబ్బందితో గట్టి బందోబస్తు నిర్వహించారు.














**IN THE COURT OF THE HON'BLE VI ADDITIONAL DISTRICT JUDGE, RANGAREDDY DISTRICT: AT KUKATPALLY**
**O.S. NO. 145 OF 2024**

**BETWEEN:**
N.R. Constructions ...**Plaintiff**
**AND**
K.Narsa Reddy & Others ... **Defendants**

**To,**
1. Mr. K. Narsa Reddy, S/o. Sri K. Chenna Reddy, Aged about 82 years, Occ: Business, Resident of Bhaitainapally Village, Konda Kamarla Taluq, Ananthapur District, Andhra Pradesh.

Whereas the above named plaintiff filed a suit in O.S. No. 145 of 2024 along with IA No. 1302 of 2024 and IA No.1303 of 2024 before the Hon'ble VI Additional District Court, Rangareddy at Kukatpally, for declaration, cancellation of consequent sale deeds and other reliefs as the defendant Nos.8 to 20 started interfering with the peaceful possession of Suit Schedule Property of the plaintiff claiming to have purchased the same vide sale deed document' No. 16313/2023 dated 17.10.2023 and sale deed document No. 20334/2023 dated 18.12.2023 and other allied reliefs. As the notices sent to you by registered post were returned with postal endorsement 'that the said persons have left without intimation'. The Hon'ble Court was pleased to order substitute service by way of paper publication vide order dated 05.12.2025 and posted matter to 06.03.2026.

You are therefore directed to appear before the Hon'ble Court in person or through a duly instructed Counsel on 06.03.2026 at 10.30 am, failing which, the Hon'ble Court may proceed further in the matter in your absence.

**//BY THE ORDER OF THE COURT//**
M/s. **L. Venkateshwar Rao,**
**L. Prasad Rao**
Advocates
Flat No. 513, 5th Floor
Royal Pavilion Apartments
Ameerpet, Hyderabad – 016
**Ph. No. 9848653438**
Email: vrlawyers68@gmail.com

**IN THE COURT OF THE HON'BLE VI ADDITIONAL DISTRICT JUDGE, RANGAREDDY DISTRICT: AT KUKATPALLY**
**O.S. NO. 145 OF 2024**

**BETWEEN:**
N.R. Constructions ...**Plaintiff**
**AND**
K.Narsa Reddy & Others ... **Defendants**

To,
1. Mr. Mekkineni Lakshmi Reddy, S/o. Sri M. Lokhnath Reddy, Aged about 34 years, Occ: Business, Resident of H.No. 2-3-B, Near Sivalayam Temple, Veligonda, Ananthapur District, Andhra Pradesh - 515812.

Whereas the above named plaintiff filed a suit in O.S. No. 145 of 2024 along with IA No. 1302 of 2024 and IA No.1303 of 2024 before the Hon'ble VI Additional District Court, Rangareddy at Kukatpally, for declaration, cancellation of consequent sale deeds and other reliefs as the defendant Nos.8 to 20 started interfering with the peaceful possession of Suit Schedule Property of the plaintiff claiming to have purchased the same vide sale deed document' No. 16313/2023 dated 17.10.2023 and sale deed document No. 20334/2023 dated 18.12.2023 and other allied reliefs. As the notices sent to you by registered post were returned with postal endorsement 'that the said persons have left without intimation'. The Hon'ble Court was pleased to order substitute service by way of paper publication vide order dated 05.12.2025 and posted matter to 06.03.2026.

You are therefore directed to appear before the Hon'ble Court in person or through a duly instructed Counsel on 06.03.2026 at 10.30 am, failing which, the Hon'ble Court may proceed further in the matter in your absence.

**//BY THE ORDER OF THE COURT//**
M/s. **L. Venkateshwar Rao,**
**L. Prasad Rao**
Advocates
Flat No. 513, 5th Floor
Royal Pavilion Apartments
Ameerpet, Hyderabad – 016
**Ph. No. 9848653438**
Email: vrlawyers68@gmail.com

**IN THE COURT OF THE HON'BLE VI ADDITIONAL DISTRICT JUDGE, RANGAREDDY DISTRICT: AT KUKATPALLY**
**O.S. NO. 145 OF 2024**

**BETWEEN:**
N.R. Constructions ...**Plaintiff**
**AND**
K.Narsa Reddy & Others ... **Defendants**

To,
1. Mr. B. Amanullah, S/o. Sri B. Ismail, Aged about 77 years, Occ. Business, Resident of Old Town, Anantapur Town, Ananthapur District, Andhra Pradesh.

Whereas the above named plaintiff filed a suit in O.S. No. 145 of 2024 along with IA No. 1302 of 2024 and IA No.1303 of 2024 before the Hon'ble VI Additional District Court, Rangareddy at Kukatpally, for declaration, cancellation of consequent sale deeds and other reliefs as the defendant Nos.8 to 20 started interfering with the peaceful possession of Suit Schedule Property of the plaintiff claiming to have purchased the same vide sale deed document' No. 16313/2023 dated 17.10.2023 and sale deed document No. 20334/2023 dated 18.12.2023 and other allied reliefs. As the notices sent to you by registered post were returned with postal endorsement 'that the said persons have left without intimation'. The Hon'ble Court was pleased to order substitute service by way of paper publication vide order dated 05.12.2025 and posted matter to 06.03.2026.

You are therefore directed to appear before the Hon'ble Court in person or through a duly instructed Counsel on 06.03.2026 at 10.30 am, failing which, the Hon'ble Court may proceed further in the matter in your absence.

**//BY THE ORDER OF THE COURT//**
M/s. **L. Venkateshwar Rao,**
**L. Prasad Rao**
Advocates
Flat No. 513, 5th Floor
Royal Pavilion Apartments
Ameerpet, Hyderabad – 016
**Ph. No. 9848653438**
Email: vrlawyers68@gmail.com

# న్యాయ పోరాటంలో రజకుల భూమి రజకులకే..!
## - రాష్ట్ర రజక కార్పొరేషన్ డైరెక్టర్ ఎన్.సీ పరమేశ్వర్

రాప్తాడు, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త

ప్రతి గ్రామంలోనూ రైతులు ప్రజల బట్టలు ఉతకటానికి రజకులకు దోబీ ఘాట్ భూమిని బ్రిటిష్ కాలంలోనే కేటాయించారు. అయితే కొన్ని గ్రామాల్లో ఇప్పటికీ ఆ భూములు పెత్తందార్లు దౌర్జన్యకారులు చేతుల్లోనే ఉన్నాయని ఆ దోబీ ఘాట్ భూములు విడిపించి రజకులకు న్యాయం చేయాలని రాష్ట్ర రజక కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ ఎన్.సీ పరమేశ్వర్ పేర్కొన్నారు. రాప్తాడు మం డలం యర్రగుంట గ్రామంలోని సర్వే నంబర్ 169లో 936 సెంట్లు భూమి రజకుల దోబీ ఘాట్‌కు తిరిగి ఇవ్వాలని అనంతపురం ఆర్డీవో కేశవ నాయుడు రాప్తాడు తాశీల్దార్ విజయకుమారికి ఆదేశాలు ఇచ్చారు. సోమవారం ఆదేశాల కాఫీ పేపర్లను రాప్తాడు మండల తాసిల్దార్ విజయ కుమారి రజక సంఘం నాయకులకు అందజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర రజక సంఘం కార్పొరేషన్ డైరెక్టర్ ఎన్.సి పరమేశ్వర్ మాట్లాడుతూ.. యర్రగుంట గ్రామంలో రెండు తరాలుగా 12 రజక కుటుంబాలు గ్రామంలోని రైతులు ప్రజల బట్టలు ఉతుకుతూ జీవిస్తున్నాయి. కొన్ని సంవత్సరాల క్రితమే గ్రామ పంచాయతీ రజకులు బట్టలు ఉతకడానికి గ్రామంలోని సర్వే నంబర్ 169లో 936 సెంట్లు భూమి దోబీ ఘాట్ కు కేటాయించింది .అప్పటినుండి గ్రామంలోని రజకులు బట్టలు అక్కడే ఉతుకుతూ రైతులకు ప్రజలకు సేవ చేస్తూ తమ కుటుంబాలను పోషించుకుంటూ జీవిస్తున్నారు. గత ప్రభుత్వ హయాంలో ఆ గ్రామనికి చెందిన కొందరు ఆ దోబీ ఘాట్ భూ మి పైన కన్ను పడింది. ఎలాగైనా రజకుల దోబీ ఘాట్ భూమిని సొంతం చేసుకోవాలనే దురుద్దేశంతో కుట్ర పన్ని రిటైర్డ్ అయిన ప్ర భుత్వ అధికారులతో కుమ్మక్కై ముగ్గురు పేర్ల మీద నకిలీ పట్టాలు నకిలీ పాస్ పుస్తకాలు తయారు చేయించుకుని ధోబి ఘాట్ ను దౌర్జన్యంగా అక్రమం గా సొంతం చేసుకున్నారు. గత ప్రభుత్వం హయాంలోనే ఈ నకి లీలు భూమి ఆక్రమణలు జరిగినాయి. అప్పటినుండి రజ కులు రైతుల బోరు బావులు దగ్గర వంక పక్కన బట్టలు ఉతుకుతు న్నారు. అలాగే ధోబి ఘాట్ భూమిని ఆక్రమించుకు న్న అక్ర మార్కుల పైన న్యాయ పోరా టం చేస్తూనే ఉన్నారు. మళ్లీ ఎన్నికల హడావిడి మొద లైం ది. అప్పుడు రాజకీయ పార్టీ ల ప్రచారంలో భాగంగా టిడిపి పరిటాల సునీత గ్రామంలో ఎన్నికల ప్రచారం చేస్తున్నప్పుడు రజకుల ఐకమత్యంగా తమ సమస్యను చెప్పారు. అందుకు పరిటాల సునీత తెలుగు దేశం పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే మీకు తప్పకుండా న్యాయం చేస్తాన ని హామీ ఇచ్చింది. అందులో భాగంగానే నేడు రజకుల ధోబీ ఘాట్ సమస్య ను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి చర్చించి న్యాయం చేసిందని తెలిపారు. అందుకు రజకులు రాప్తాడు నియోజకవర్గ ఎమ్మెల్యే పరిటాల సునీతకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే ఆర్డీవో ఇచ్చిన ఆదేశా లను మీడియా ముందు ప్రవేశపెట్టారు. గ్రామంలో కూడా గ్రామసభ నిర్వహించి ప్రజాభిప్రా య సేకరణ చేపట్టినప్పుడు గ్రామ రైతులు ప్రజలు కూడా రజకు లకు మద్దతిస్తూ అండగా ఉంటామని సంతకాలు కూడా చేశారని తెలిపారు. రజకుల దోబీ ఘాట్ ఆక్రమించుకుని నకిలీ పట్టాలు నకిలీ పాస్ పుస్తకాలు చేయించుకున్న వారిపైన చట్ట ప్రకారం కఠినమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో రజక చైతన్య సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శిలు పక్కీరప్ప, వెంకటరాముడు మండల అధ్యక్షులు కొత్తపల్లి నారాయణస్వామి, నాయకులు నాగేంద్ర, శివయ్య, నరసింహులు, క్రిష్టప్ప, అశ్వర్ధ, నాగభూషణ, నాగరాజు, వన్నప్ప, మంగ మ్మ, కళావతి, ఉమాదేవి, ముత్యాలమ్మ తదితరులు పాల్గొన్నారు.



ఆర్డీవో ఇచ్చిన ఆదేశాలను చూపుతున్న రజకులు

# ప్రభుత్వ జూనియర్ కాలేజీలకు రెగ్యులర్ పోస్టులు మంజూరు చేయండి
## - 2009 నుంచి కాంట్రాక్టు లెక్చరర్లు, గెస్ట్ ఫ్యాకల్టీలతోనే కళాశాలలు నడుస్తున్నాయి - కొనకొండ్ల బీసీ గురుకుల పాఠశాలలో ఇంటర్మీడియట్ గ్రూపులు ప్రారంభించండి - శాసన మండలిలో ప్రభుత్వాన్ని కోరిన వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి

ఉరవకొండ, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త

ఉమ్మడి అనంతపురం జిల్లాలోని ఒకో ్క ప్రభుత్వ జూనియర్ కాలేజీలకు రెగ్యులర్ బోధన, బోధనేతర సిబ్బందిని కలిపి 19 పోస్టులు మంజూరు చేయాలని వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి కోరారు. రాష్ట్ర శాసన మండలిలో మంగళవారం ప్రశ్నోత్తరాల సమయంలో ఆయన కళాశాలల నిర్వ హణ తీరుపై ప్రభుత్వాన్ని నిలదీశారు. వై.శివరామిరెడ్డి మాట్లాడుతూ ఉమ్మడి అనంతపురం జిల్లాలో 2009, 2019 సంవత్సరాల్లో 9 ప్రభుత్వ జూనియర్ కాలేజీలు ప్రారంభించారుగానీ వాటికి ఒక్క రెగ్యులర్ పోస్టును కూడా మంజూరు చేయకుండా నిర్వహిస్తున్నారన్నారు రెగ్యులర్ పోస్టులే మంజూరు కాకుండా ఉరవకొండ, రాయదుర్గం, మడకశిర ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలు, ముదిగుబ్బ, గుడిబండ, తాడిమర్రి, ముద్దిరెడ్డిపల్లి, బెలుగుప్ప, డి.హీరేహాల్ జూనియర్ కాలేజీలు కేవలం కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ బోధన, బోధనేతర సిబ్బందితో నడుస్తున్నాయన్నారు. గ్రామీణ విద్యార్థులకు ఉన్నత విద్య అందుబాటులోకి తెచ్చేందుకు దివంగత ముఖ్య మంత్రి డాక్టరు వై.ఎస్.రాజశేఖరరెడ్డి రాష్ట్ర వా ్యప్తంగా 2009 జూనియర్ కాలేజీలను ప్రారంభించగా ఉమ్మడి అనంతపురం జిల్లాలో 9 కాలేజీలు ప్రా ర ంభించారన్నారు. ఈ కాలేజీల్లో 3 కాలేజీలను ఈమధ్య కాలంలో వసతు లులేక పోస్టులు మంజూరు చేయక మూసివేశారని ఎమ్మెల్సీ ప్రభుత్వం దృష్టికి తెచ్చారు. ఈ కాలేజీలు మొత్తం కాంట్రాక్ట్, గెస్ట్ ఫ్యాకల్టీల ద్వారా నడుపుతున్నారేతప్ప ఒక్క కాలే జీకు కూడా రెగ్యులర్ పోస్టులు మం జూరు చేయలేదన్నారు. ఒక్కో కాలేజీ నిర్వహ ణకు 19 పోస్టుల చొప్పున మంజూరు చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. ఈ కాలేజీల్లో చదువుతు న్న విద్యార్థులందరూ గ్రామీణ ప్రాం తాలకు చెందిన పేదవారని వారికి విద్యను అందించడంలో ప్రభుత్వ చిత్త శుద్ధి ఏమిటీ అర్థమవు తోందని ఎద్దేవా చేశారు. ఉరవకొండ పట్టణంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కాలేజీలో 650 మంది విద్యార్థినులు చదువుతు న్నారని అయితే ఒక్క రెగ్యులర్ పోసు ్టలు మంజూరు చేయలేదన్నారు. కాలేజీలకు రెగ్యులర్ పోస్టులు మం జూరు చేయాలని ప్రభుత్వానికి విన్నవించినా స్పందన లేదని ఆవేదన వ్యక్తం చేశా రు. కాలేజీలను నిర్వీర్యం చేసి అవి మూతపడలే చేయకుండా అవసం ్మైన చర్యలు చేపట్టాలని కోరారు. దీనిపై విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ సమా ధానమిస్తూ రెగ్యులర్ పోస్టులు మంజూరు చేస్తామని చెప్పారని ఎమ్మెల్సీ తెలిపారు. కొనకొండ్ల ఎంజేపీ బీసీ బాలుర గురుకులంలో ఇంటర్ విద్యను ప్రారంభించడానికి తరగతి గదులు నిర్మించి వదిలేరని సభ దృష్టికి తీసుకెళ్లగా బీసీ సంక్షేమ మంత్రి సవిత సమాధానమిస్తూ త్వరలో తప్పకుండా ప్రారంభిస్తామని హామీ ఇచ్చారని ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి వివరించారు.



శాసన మండలిలో మాట్లాడు తున్న వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి

# ఆర్డిటిని రక్షించుకోకుంటే నష్టపోయేది పేదలే..!
## - ఆర్డిటి రక్షణకై లక్ష మందితో పోస్టు కార్డు ఉద్యమం - వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత, కళ్యాణదుర్గం సమన్వయ కర్త తలారి రంగయ్య

అనంతపురం సిటీ, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త

ఆర్డిటిని రక్షించుకోకపోతే ఆర్డిటికి వచ్చే నష్టమేమీ లేదని, నష్టపోయేది పేదలేనని వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి, కళ్యాణదుర్గం నియోజకవర్గ సమన్వయ కర్త తలారి రంగయ్యలు పేర్కొన్నారు. జిల్లా వైసిపి కార్యాలయంలో మంగళవారం వారు విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి మాట్లాడు తూ.. ఆర్డిటికి ఎఫ్‌సిఆర్‌ఏ రిజిస్ట్రేషన్ రెన్యూవల్ చేయాలని డిమాండ్ చేస్తూ గతంలో పెద్ద ఎత్తున ప్రజా సంఘాలు, రాజకీయ పార్టీలు కలిసి ఉద్యమాలు చేపట్టాయన్నారు. అయితే ఉద్యమ సమయంలో అధికార పార్టీ నేతలు ప్రజలను తప్పుదోవ పట్టించేలా కేంద్రంతో మాట్లాడాము, ఎఫ్‌సిఆర్‌ఏ రెన్యూ వల్ జరుగుతుందని ప్రకటించారన్నారు. నారాలోకేష్ సైతం స్వ యంగా కళ్యాణదుర్గంలో ఇదే అంశాన్ని చెప్పారన్నారు. జిల్లా మంత్రులు సైతం ఆర్డిటి విషయంలో న్యాయం జరుగుతుందని పత్రికల్లో రాయిం చుకో వడం మినహా చేసిందేమీ లేదని విమర్శించారు. మతాన్ని బూచిగా చూపి ఆర్డిటిని అడ్డుకుంటే తగిన మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుందని హెచ్చరిం చారు. ఆర్డిటి పరిరక్షణ కోసం వైఎస్ఆర్‌సిపి ఆధ్వర్యంలో సేవ్ ఆర్డిటి పేరుతో లక్ష మందితో పోస్టు కార్డులను ప్రధాన మంత్రి నరేంద్రమోదీకి పంపించను న్నట్లు ఆయన పేర్కొన్నారు. కళ్యాణదుర్గం సమన్వయ కర్త తలారిరంగయ్య మాటా ్లడుతూ.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 2025 ఏ ప్రిల్ నుంచే ఆర్డిటికి చెందిన అకౌంట్లు ఫ్రీజ్ అయ్యాయని పేర్కొన్నారు. వైసిపి హయాంలో ఆర్డిటికి ఎలాంటి ఇబ్బందులు కలగలేదని స్పష్టం చేశారు. ఆర్డిటి కోసం తాము పాదయాత్ర చేస్తే విమర్శలు చేశారని, కాని తాము రాజకీ యాలు చేయదలు చుకోలేద న్నారు. ఆర్డిటి అన్ని వర్గాలకు సంబంధించిందని పేర్కొన్నారు. కేంద్రంలో కూటమి ప్రభుత్వం లో భాగస్వామిగా ఉన్నా ఎం దుకు కేంద్రాన్ని ఒప్పించలేక పోతున్నారని ఆయన ప్రశ్నిం చారు. మార్చి 10న కుందుర్పి లో సేవ్ ఆర్డిటి పేరుతో నాలు గు భాష ల్లో ప్రధాని మోదీకి లక్ష పోస్టు కార్డులు పంపే కార్యక్ర మాన్ని చేపట్ట బోతు న్నామని ఆయన పేర్కొన్నారు. ఇప్పటికైనా ఆర్డిటి ఎఫ్‌సిఆర్‌ఏ రెన్యూ వల్ చేపట్టాల ని, బ్యాంకు ఖాతాల్లో ఉన్న నిధులపై ఫ్రీజ్ ఎత్తి వేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ప్రధాన మంత్రికి పంపించనున్న పోస్టు కార్డులను విడుదల చేశారు. కార్యక్రమంలో వైసిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఆలమూరు శ్రీనివాసరెడ్డి, యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉమ్మడి మధన్‌మోహన్‌రెడ్డి, ఎస్సీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చామలూరు రాజగోపాల్, జడ్పిటిసి నాగరాజు, వైసిపి సీనియర్ నాయకులు ధనుంజయ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



పోస్టు కార్డులను విడుదల చేస్తున్న వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత, తలారి రంగయ్య

# మండల ప్రజలతో ప్రత్యేక శాంతి కమిటీ
## - దొంగలను పట్టుకోవడానికి ప్రత్యేక టీంలు పని చేస్తున్నాయి - ముఖ్య అతిథిగా హాజరైన డిఎస్పీ నరసింగప్ప - నాలుగు నెలల క్రితం దొంగిలించిన గణపతి దొంగలను శిక్షించండి : గ్రామస్తులు

అగళి, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త

గత నాలుగు నెలల క్రితం పురాతన శంకరేశ్వర స్వామి దేవాలయం వద్ద ఉన్న గణపతి ఆలయంలోని 400 కెజిల రాతి విగ్రహాన్ని దొంగలు దోచుకె ళ్లారు. ఆ గణపతి దాదాపు 700 సంవత్సరాల నాటిది. గణపతికి పూజలు చేయడం ప్రజలకు సెంటిమెంట్, గణపతి విగ్రహాన్ని గుప్త నిధుల వేటగాళ్లను పట్టుకోవాలని భక్తులు వివిధ రూపాల్లో సమస్యను పరిష్కరించా లని విన్న వించుకుంటున్నారు. కలెక్టర్‌కు, ఎస్పీకి ఇలా విషయాన్ని తెలియ జేశారు. ఈ విషయమై మాట్లాడటానికి ప్రత్యేకంగా డిఎస్పీ నరసింగప్ప మంగళవారం సా యంత్రం అగళి పోలీస్‌స్టేషన్ పరిధిలో అన్ని వర్గాల ప్రజలతో శాంతి కమి టీని ఏర్పాటు చేసి ప్రజలతో మమేకమై చర్చించారు. దొంగిలించిన విగ్ర హం స్థానంలో కొత్త విగ్రహంపెట్టడానికి పోలీసులు సిద్ధంగా ఉన్నారని తెల పగా, అందుకు ప్రజలు ఒప్పుకోలేదు. మేమే చెందాలు వేసుకుని విగ్రహాలు పెట్టడా నికి సిద్ధంగా ఉన్నాము కానీ పురాతనమైన ఆ పాత గణపయ్య విగ్రహమే తమకు కావాలని మూకుమ్మడిగా పోలీసులను డిమాండ్ చేశారు. అందుకు స్పందించిన డిఎస్పీ విగ్రహ దొంగిలించిన విషయమై కేసు నమోదు చేసి వి చారణ చేస్తున్నామని, ఇప్పటికీ 3 ప్రత్యేక టీంలను ఏర్పాటు చేసి బెం గుళూరు, తుమకూరు, విజ య నగర, హంపి, వసిపేట, హు బ్బలి, దార్వాడ, బళ్లారి త దిత ర ప్రాంతాలకు ప్రత్యేక టీంలను పంపి విచారణ చేయిస్తున్నా మని, గుప్త నిధుల తవ్వకం దా రులను ఇప్పటికే కొంత మందిని పట్టుకుని వచ్చి కౌని ్సలింగ్ చేసి విచారించామని, ఇప్పటి వరకు దొంగల ఆచూకీ దొరకలేదని, పోలీసుల అన్వే షణ కొనసాగుతోందని, విచారణ చేసి తప్పకుండా దొంగల్ని పట్టుకుని శిక్షిం చడంతోపాటు విగ్రహాన్ని రికవరీ చేస్తామని డిఎస్పీ సమావేశం లో తెలిపారు. గతంలో గుప్త నిధులు తవ్విన పాత వారు, పాత టీం ఉన్నా రహస్యంగా పోలీసులకు సమాచారం అందించాలన్నారు. ఏ క్లూ దొరికినా పోలీసులకు చేరవేస్తే ఆ దిశగా కూడా దర్యాప్తు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐ రాజ్‌కుమార్, ఎస్ఐ శోభరాణి, పోలీసు సిబ్బంది ఉన్నారు. గ్రామస్తుల తరపున గ్రామ పెద్దలు డిఎస్పీ, సిఐ, ఎస్ఐని ఘనంగా సన్మానించారు.



మాట్లాడుతున్న డిఎస్పీ నరసింగప్ప

# పిఎం శ్రీస్కూల్‌ల పరిశీలకులు సచ్చిదానంద ప్రసాద్‌కు ఘన స్వాగతం

శ్రీ సత్యసాయి జిల్లా, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త ప్రతినిధి

శ్రీ సత్యసాయి జిల్లా పర్యటనలో భాగంగా మంగళవారం పుట్టపర్తికి చేరు కున్న పీఎంశ్రీ స్కూళ్ల పరిశీల కులు, కేంద్ర కమిషనర్ సచ్చిదానంద ప్రసాద్ కు జిల్లా జాయింట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ ఘన స్వాగతం పలికారు. ప్రశాంతి నిలయ ంలోని శాంతిభవన్ అతిథి గృహానికి చేరుకున్న ఆ యనకు జె సి మౌర్య భరద్వాజ్ పూల మొ క్కను అందిచి పర్యావరణ హితంగా సాద రంగా ఆహ్వానం పలికారు. ఈ పర్యటనలో భాగంగా జిల్లాలోని పీఎం శ్రీ పాఠశాలల పనితీరు, అభివృద్ధి పనులను పరిశీలకులు సమీక్షించనున్నారు.



సచ్చిదానంద ప్రసాద్‌కు స్వాగతం పలుకుతున్న జెసి మౌర్య భరద్వాజ్

# ఘనంగా ముగిసిన చైనీస్ నూతన సంవత్సర వేడుకలు

పుట్టపర్తి రూరల్, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త:

ప్రపంచ ఆధ్యాత్మిక కేంద్రమైన పుట్టపర్తి ప్రశాంతి నిలయంలో చైనీస్ నూతన సంవత్సర వేడుకలు మంగళ వారం తో ఘనంగా ముగిశాయి. ఈ సందర్భంగా సత్యసాయి గ్లోబల్ కౌన్సి ల్ జోన్ ఫైవ్ పరిధిలోని జపాన్ థా యిలాండ్ సింగపూర్ మలేషియా నుం డి పుట్టపర్తికి విచ్చేసిన సత్యసాయి భక్తులు అద్భుతమైన సంగీత కార్యక్ర మంతో పాటు నాటకంతో కూడిన నృ త్య రూపకాన్ని అద్భుతంగా ప్రదర్శిం చారు. ఈ ప్రదర్శన చైనీస్ సాం్ర పదాయ రీతిలో జరిగింది. వారి అద్భుత మైన జ్ఞాపికలను సత్యసాయి మహా సమాధి చెంత సమర్పించారు. ఈ సం దర్భంగా బాల వికాస్, చైనీస్ యువత వేద పఠనం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విదేశీయులు సాయి భక్తులు, సేవాదళ్ సభ్యులు పాల్గొన్నారు.



చైనీస్ నృత్యాన్ని చేస్తున్న విదేశీయులు

# సరిహద్దు రాళ్ళను పరిశీలిస్తున్న జిల్లా అటవీ అధికారులు

డి.హిరేహాళ్ ఫిబ్రవరి 24 ప్రభాతవార్త

భూ రీ సర్వేలో భాగంగా రైతుల పొలాలకు అటవీ ప్రాంతం జాయిం ట్ ఎల్‌పి నంబర్ కేటాయించడంతో ఈ తప్పిదాన్ని సరిదిద్దాలని రైతు లు ప్రభుత్వాన్ని కోరారు. మంగళ వారం డి.హిరేహాళ్ మండలం మలప నగుడి గ్రామం పొలంలో అటవీ శాఖ ఎల్పీ నంబర్ రైతుల పొలాలకు ఇవ్వడం జరి గిన తప్పిదంను సరిదిద్దేందుకు జిల్లా అటవీ శాఖ అధికారులు స్థానిక మం డల సర్వే రవితేజ, విఆర్ఓ బాలాజీ నాయక్ లతో కలిసి రైతుల సమక్షంలో పరిశీలించారు. రైతు పొలాలకు అటవీ ప్రాంతం జాయింట్ ఎల్ పి నంబర్లు 1, 2, సర్వే నెంబర్లు ను జిల్లా అటవీ శాఖ అటవీ ప్రాంతం, రైతుల పొలాలు చిత్రపటాల ఆధారంగ సర్వే నంబర్లను క్షుణ్ణంగా పరిశీలించారు. గతంలో బాధిత రైతులు ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు దృష్టికి తీసుకెళ్లగా ఆయన అటవీశాఖ అధికారులతో చర్చించి సమస్యను పరిష్కరించాలని ఆదేశించడం జరిగింది. ఆయన ఆదేశాల మేరకు జిల్లా అటవీ శాఖ అధికారులు స్థానిక ల్యాం డ్ సర్వేయర్, రెవెన్యూ అధికారులతో ఈ పరిశీలనను చేపట్టారు. బాధిత రైతులు భూరి సర్వే ద్వారా తమ పొలాలకు ఎలాంటి నష్టం వాటిల్లకుండ సమస్యను సకాల ంలో పరిష్కరించే ఆదుకో వాలని అటవీ శాఖ అధికారు లకు విన్నవించారు.



జాయింట్ ఎల్‌పి నంబర్‌ను పరిశీలిస్తున్న ఫారెస్ట్ అధికారులు

# పుట్టపర్తి నియోజకవర్గ అభివృద్ధికి తగిన నిధులు ఇచ్చి ఆదుకోండి
## సత్యసాయి జిల్లా ప్రత్యేక సమావేశంలో ముఖ్యమంత్రిని కోరిన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి

పుట్టపర్తి టౌన్, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త

సత్య సాయి జిల్లాతో పాటు పుట్టపర్తి నియోజకవర్గ పలు అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేసి ఈ ప్రాంతాన్ని ప్రత్యేక దృష్టితో చూడాలని ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడును పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ప్రత్యేకంగా కోరారు. విజయవాడలోని ఉండవల్లి లోని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నివాసంలో సత్యసాయి జిల్లా మంత్రు లు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీ, జిల్లా కలెక్టర్, ఎస్పీ లతో ప్రత్యేకంగా ముఖ్యమంత్రి నిర్వహించిన సమావేశంలో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా పుట్టపర్తి నియోజకవర్గంలో జరుగుతున్న పలు అభివృద్ధి పనులు, అర్థాంతరంగా ఆగిపోయిన పనులకు ప్రభుత్వం తగిన నిధులు మంజూరు చేసి ఆదుకోవాలని ఎమ్మెల్యే ప్రత్యేకంగా సీఎం ను కోరారు. దేశంలోనే అత్యల్ప వర్షపాతం కలిగిన రాయలసీమను హంద్రీనీవా కాలువ ద్వారా కృష్ణా జలాలు తో చెరువులను నింపడంతో పాటు నూత నంగా చెక్ డ్యామ్‌లు నిర్మాణం, రాయల కాలంలో నిర్మించిన చెరువులు, కుంటలను పటిష్టం చేయాలని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి కోరారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గొప్ప ఆలోచన మేరకు ప్రఖ్యాతిగాంచిన పుట్టపర్తిని ప్రపంచ ఆధ్యాత్మిక రాజ ధానిగా పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దా లని కోరారు. అలాగే నియోజ వర్గానికి సంబంధించిన పలు అభివృద్ధి పనులకు తగిన నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ప్రత్యేకంగా తన లేఖ ద్వారా ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడును కోరారు.



ముఖ్యమంత్రి చంద్రబాబుతో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి

# ఐరావత వాహనంపై విహరించిన చంద్రమౌళీశ్వరుడు
## -మఠం ఉత్తరాధికారి, సహాయ కమీషనర్ ఆధ్వర్యంలో పూజలు

ఉరవకొండ, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త

గవిమఠ సంస్థానంలో వెలిసిన చంద్రమౌళీశ్వర బ్రహ్మోత్సవాల్లో భాగంగా స్వస్తిశ్రీ విశ్వావసునామ సంవత్సరం పాల్గుణ శుద్ధ అష్టమి మంగళవారం రాత్రి ఐరావత వాహనోత్సవం నేత్రపర్వంగా జరిగింది. స్థానిక చంద్రమౌ ళీశ్వరస్వామి, గవి సిద్దేశ్వరస్వామివార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం పీఠాధిపతి జగద్గురు చెన్నబసవరాజేంద్రస్వామి ఆధ్వర్యంలో ఉత్తరాధికారి డాక్టరు కరిబసవరాజేంద్ర మహాస్వామి, మఠం సహాయ కమీషనర్ గంజి మల్లికార్జున ప్రసాద్, వీరశైవ సమాజం పెద్దలు వెంటరాగా మంగళవాయిద్యాల నడుమ ప్రత్యేకంగా, శోభాయమానంగా తీర్చిదిద్దిన చంద్రమౌళీశ్వరస్వామి ఉత్సవమూర్తిని ఐరావత వాహన రథంపై కొలు వుదీ రా ్చరు. అనంతరం ఉత్సవం ముందు ఉత్తరాధికారి ప్రత్యేక పూజలు చేసిన అనంతరం గజలక్ష్మి ముందు నడుస్తుండగా ఉత్సవాన్ని నిర్వహించారు. స్వామి ఉత్సవ రథం ఎదురు బస వన్న గుడివద్దకు వెళ్లగా అక్కడ అర్చకులు ప్రత్యేక పూజలు చేసిన అనంతరం తిరిగి యధాస్థానానికి చేర్చడంతో కార్యక్రమం ముగిసింది. ఈ కార్యక్రమంలో మఠం ఏజెంటు పి.రాజన్నగౌడ్, పోలీస్ కమ్యూనికేషన్ ఎస్ఐ పాటిల్ రాజశేఖర్, వీరశైవ లింగాయత్ సంఘం సభ్యులు పాటిల్ నాగన్నగౌడ్, పి.నిరంజన్‌గౌడ్, పాల్తూరు శంకర్, చంద్ర మౌళి, తిప్పేస్వామి, బసవరాజు, సుధాకర్‌రెడ్డి, విజయ్, రాంమోహన్, డిష్ మల్లికార్జున, లోకేష్, అజిత్, మఠం నందిని, యోగేశ్వర్, నాగరాజు, సాయి, మఠం సిబ్బంది నారాయణస్వామి, గోపీనాథ్, మధు, వెంకటేష్, కరిబసి, రఘు భక్తులు తదితరులు పాల్గొన్నారు.



చంద్రమౌళీశ్వరుని ఉత్సవ విగ్రహాలను తీసుకువస్తున్న దృశ్యం



ఐరావత వాహనోత్సవంలో పాల్గొన్న ఉత్తరాధికారి జగద్గురు కరిబసవరాజేంద్రస్వామి,

# విద్యా ప్రమాణాలే పీఎంశ్రీ లక్ష్యం
## ఆత్మకూరు హైస్కూల్‌ను సందర్శించిన పీఎంశ్రీ జాయింట్ సెక్రెటరీ పీఎంశ్రీ జాయింట్ సెక్రెటరీ సచ్చిదానంద ప్రసాద్

ఆత్మకూరు ఫిబ్రవరి 24 ప్రభాతవార్త

కేంద్ర ప్రాయోజిత పీఎంశ్రీ ఫకాన్ని విజయ వంతంగా అమ లు చేయడం ద్వారా విద్యా ప్రమా ణాలను మరింత మెరు గుపర్చేం దుకు ఉపయోగపడు తుందని పీఎంశ్రీ జాయింట్ సెక్రెటరీ సచ్చిదానంద ప్రసాద్ పేర్కొన్నా రు .మంగళ వారం మండల కేంద్రంలోని ప్రభుత్వ హైస్కూల్ ను పీఎంశ్రీ జాయింట్ సెక్రెటరీ సందర్శిం చారు. ఈ సందర్భ ంగా ఆయనకు ఉపాధా యులు, విద్యార్థులు స్వాగతం పలికారు. అనంతరం పాఠశాల్లో అమలువు తున్న డిజిటల్ క్లాస్ రూం అమలు,కెమిస్ట్రీ, బయాలజీ ల్యాబ్‌ల విని యోగం, తరగతిలో టిఎల్ఎం వినియో గం,ఎక్స్ జర్వి జిట్స్, గ్రంధాలయ వినియోగం, తాగునీరు సౌకర్య ం, మధ్యాహ్న భోజనం ఏర్పాటు, ఒకేషనల్ కోర్సులు అంది ంచే విధానం,క్రీడా ప్రాంగణ ంను ఉపాధ్యాయులు, అధికా రులతో కలిసి పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భ ంగా పీఎంశ్రీ జాయింట్ సెక్రెటరీ సచ్చిదానంద మాట్లా డుతూ ప్రధాన మంత్రి స్కూల్ ఫర్ రైజింగ్ ఇండియా పథకం గ్రామీణ ప్రాంత పాఠశాల బలోపేతానికి ఉపయోగపడు ందని, అదే విధంగా విద్యార్థులకు ఉన్నత ప్రమాణాలతో కూడిన విద్యను అందించడానికి దోహదపడుతు ందనా న్నరు. ఎక్స్ ప్లోరర్, ఫీల్ ్డ విజిట్‌ల ద్వారా విద్యార్థుల్లో సృజనా త్మకత ,విషయ పరిజ్ఞానం పెరుగుతుందని, విద్యార్థులకు ఎంతో ఉపయోగ కరమైన పీఎంశ్రీ పథకాన్ని పూర్తిస్థా యిలో సద్వినియోగం అయ్యేలా చూస్తున్నా మన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యా శాఖ అధికారి ప్రసాద్‌బాబు, జిల్లా ఏపీసీ శైలజ,రాష్ట్ర ఎస్ఎస్ఏ పరిశీలకులు సి,వి, రమణ,డి,ఈ చితంబరం, తహశీల్దార్ లక్ష్మినా యక్, ఎంపిడిఓ లక్ష్మినరసింహ,ఎంఈఓలు నరసిం హరెడ్డి, రామాంజిన ేయులు,హెచ్ఎం లక్ష్మిదేవి,హైస్కూల్ విద్యాకమిటీ అధ్యక్షుడు మండల బొమ్మ య్య,ఉపా ధ్యాయులు రామాంజినేయులు, కుమార్,శైల జ,పార్వతి, పద్మావతి, సుజాత,ఎస్ఐ గౌతమ్ తదితరులు పాల్గొన్నారు



పీఎంశ్రీ జాయింట్ సెక్రెటరీకి స్వాగతం పలుకుతున్న విద్యార్థులు,ఉపాధ్యాయులు



విద్యార్థులతో మాట్లాడుతున్న పీఎంశ్రీ జాయింట్ సెక్రెటరీ

# మేము బుడగ జంగం కాదు బాలసంతు కులస్థులం
## - బాలసంతు కులధృవీకరణ పత్రాల మంజూరు కోసం ధర్నా

పామిడి, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త

మేమంతా జంగం, బుడగ జంగం కాదని బాలసంతు కులసు ్థలం అని అందువల్ల మమ్మల్ని బాలసంతు కులస్థులుగా గుర్తించి కులధృవీకరణ పత్రాలను మంజూరు చేయాలని పి.కొండాపురం గ్రామానికి చెందిన పశు లక్ష్మన్న, నరసప్ప, కేప్టెన్ కుళ్ళాయప్ప, లడ్డు లక్ష్మన్న డిమాండ్ చేశారు. జం గం, బుడగ జంగం కులం స్థానంలో బాలసంతు కులధృవీకరణ పత్రాలను మంజూరు చేయాలంటూ మంగళవారం పి.కొండాపురం గ్రామానికి చెందిన ఆ వర్గానికి చెందిన వారంతా తహశీల్దార్ కార్యాలయానికి చేరుకుని ధర్నా చేపట్టారు.

గత కొన్నేళ్ళుగా పి.కొండాపురం గ్రామంలో దాదా పు 90 కుటుం బాలుగా నివాసముంటున్న మమ్మల్ని బాలసంతు కులస్థు లుగా గుర్తించి కులధృవీకరణ పత్రాలను మంజూరు చేయాలని ప్రజాసమ స్యల పరిష్కార వేదికలో విన్నవించినప్పటికీ పట్టించుకోకపోవటం దారుణం అన్నారు. గార్లదిన్నె గుంతకల్లు మండలాల్లో మా కులస్థులకు బాలసంతు కులధృవీకరణ పత్రాలను మంజూరు చేశారని పామిడిలో మాత్రమే కాలయాపన చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కులధృవీకరణ పత్రాలను మంజూరు చేయకపోవటం కారణంగా మేమంతా అలు విద్య ఇటు సంక్షేమ పథకాలను దూరం అయ్యామని వెంటనే జంగం, బుడగ జంగం కులం స్థానంలో బాలసంతు కులధృవీకరన పత్రా లను మంజూరు చేస్తూ మమ్మల్ని ఆదుకోవాలని కోరారు. దీంతో స్పందించిన తహశీల్దార్ షర్మిల పామిడి మండలంలో ఇప్పటివరకూ బాలసంతు కుల ధృవీకరణ పత్రాలను మంజూరు చేయలేదని సమస్యలను ఉన్నతాదికారులకు నివేదించామని వారి ఆదేశాల మేరకు అందరికీ న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు.



బాలసంతు కులధృవీకరణ పత్రాలు మం జూరు చేయాలంటే ధర్నా చేస్తున్న దృశ్యం



అందరికీ న్యాయం చేస్తామని హామీ ఇస్తున్న తహశీల్దార్ షర్మిల

# సమస్యల పరిష్కారం కోసం అంగన్వాడీ వర్కర్ల రిలే నిరాహార దీక్ష

అనంతపురం, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త బ్యూరో

ప్రభుత్వాలు అధికారులు అధికారాలు మారిన తమ జీవితాలు మాత్రం మారలేదంటూ అంగన్వాడీ వర్కర్లు ఆవేదన తో తమ నిరసనను కొనసాగి స్తూనే ఉన్నారు. ప్రస్తుత పరిస్థితులలో నానాటికి పెరుగుతున్న ధరలు అంగ న్వాడి ఉద్యో గుల జీవితాలను చిన్న బిన్నం చేస్తున్నాయని దానికి కారణ ం సరిపడని జీతాలు, వారికి ఉద్యోగ భద్రత లేకపోవడం. మూలుగుతున్న నక్క మీద తాటిపండు పడినట్టు జీతాలు చాలక ఉద్యోగులు లబోది బోమంటుంటే మరి కొన్ని పనులను జోడించి ఒత్తి డి పెంచడం చేస్తున్నారు కానీ వారి సమస్యలను పరిష్కారం చేసే నాథులు లేకపోయారు అని అంగన్వాడి ఉద్యోగులు తమ ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు. అందు లో భాగంగా సోమ వారం సింగనమల మండల కేంద్రంలోని ఐసి డిఎస్ కార్యాల యంలో అంగన్వాడీ వర్కర్లు, హెల్పర్లు ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్ష నిర్వ హించడం జరిగిం ది. అంగ న్వాడీల కు కనీస వేతనం 26,000 ఇవ్వాలి ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు చేయాలి క్లారిటీ వేతనంతో కూడిన లీవ్స్ వర్కర్లు హెల్పర్స్ మే నెల మొత్తం వేసవి సెలవులు ఇవ్వాలి ప్రీస్కూల్ బలో పేతం చేయాలి. ఐదు సంవత్స రాల్లోపు పిల్లలు అం దరూ అంగన్వాడీలో ఉండాలని జీవో ఇవ్వాలి, ప్రీస్కూల్ పిల్లలకు తల్లికి వందనం పథకం అమ లు చేయాలి అంగన్వాడీలను ప్రభుత్వ ఉద్యోగస్తులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు.



నిరసన వ్యక్తం చేస్తున్న అంగన్వాడీ వర్కర్స్